




RNI Reg NO: APTEL/2024/ 86898

# బహుజన వేదిక

తెలుగు జాతీయ దినపత్రిక



ANANTHAPURAM I KURNOOL I KADAPA I AMARAVATHI HYDERABAD I VIJAYAWADA I VISHAKAPATNAM I GUNTUR I PRAKASAM I RAJAMANDRI I TADEPALLIGUDEM I KHAMMAM I KARIMNAGAR I I NALGONDA I

సంపుటి : 2 సంచిక : 53 మంగళవారం 7 అక్టోబర్ 2025 ఎడిటర్ : పి రామాంజనేయ ప్రసాద్ వెల : 5/- పేజీలు : 8 Email : bahujanavedikaap@gmail.com

# విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణం

- సీఎం చంద్రబాబు ఆదేశం
- ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశాలు
- 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు
- మరోవైపు బీసీ విద్యార్థులకు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం



**అమరావతి: బహుజన వేదిక**

విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అదేవిధంగా దేశంలో ఐఐటీ, ఐఐఎం, నీట్ వంటి ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింపజేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సీఎం చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామన్నారు. మరోవైపు బీసీ విద్యార్థులకు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో - మిగతా3లో



## నవంబర్ 6 నుంచి బిహార్‌లో ఎన్నికలు

- రెండు విడతల్లో పోలింగ్
- బిహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలు
- ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది.
- నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్
- నవంబర్ 14న ఓట్ల లెక్కింపు



## నేవీ అమ్ములపొదిలో మరో అస్త్రం

- సాగర జలాల్లోకి యుద్ధ నౌక 'ఆండ్రోత్'
- 'యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్' 'ఆండ్రోత్' జలప్రవేశం
- భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో ఇది మరో మైలురాయిగా నిలిచింది



## ఉద్యోగులను నడిరోడ్డుపై నిలబెడతారా బాబూ?

- "చంద్రబాబూ.. ఎన్నికలకు ముందు మీరు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు ఏమిటి?
- ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? తీపి తీపి మాటలతో అరచేతిలో వారికి వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా?. నడిరోడ్డుమీద నిలబెడతారా?
- ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?"
- న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు
- ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్‌ను పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు
- ఇప్పుడు దానిగురించి ప్రస్తావించడంలేదు
- ఇప్పటిదాకా ఇవ్వాల్సిన 4డీఏలు మొత్తం పెండింగ్.
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



## కర్ణాటక గుహలో మగ్గిన చిన్నారులు

- తండ్రినని చెప్పుకున్న వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- కర్ణాటక గుహలో పోలీసులకు చిక్కిన రష్యన్ మహిళ
- నీనా కుటీనా అనే రష్యా మహిళ తన ఇద్దరు పిల్లలతో గోకర్ణలోని రామతీర్థ గుహల్లో రహస్యంగా జీవిస్తూ జులై 11న పోలీసులకు చిక్కింది

## బీహార్ ఎన్నికల్లో 'ఆప్'



తొలి జాబితా ప్రకటించిన కేజ్రీవాల్

11 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల

## కల్తీ మద్యంపై విమర్శించే అర్హత జగన్‌కి ఎక్కడుంది?

- కల్తీ మద్యం తయారీదారులను పట్టుకున్నదే తమ ప్రభుత్వం
- నిందితుల్లో ఇద్దరు తెదేపా నేతలుంటే వారిని సస్పెండ్ చేశాం
- ఐదేళ్లలో మీరేం చేశారో మరిచిపోయి విమర్శలు చేయొద్దు
- జే బ్రాండ్స్‌తో వేలాదిమంది ప్రాణాలను తీశారంటూ ఆగ్రహం



**అమరావతి బహుజన వేదిక**

కల్తీ మద్యంపై విమర్శించే అర్హత వైకాపా అధినేత జగన్‌కు ఎక్కడుందని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. కల్తీ మద్యం తయారీదారులను పట్టుకున్నదే తమ ప్రభుత్వం అని చెప్పారు. నిందితుల్లో ఇద్దరు తెదేపా నేతలుంటే వారిని సస్పెండ్ చేశామని తెలిపారు. ఐదేళ్లలో మీరేం చేశారో మరిచిపోయి విమర్శలు చేయొద్దని వైకాపా నేతలకు సూచించారు. జే బ్రాండ్స్‌తో వేలాదిమంది ప్రాణాలను తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్.. కల్తీ మద్యం వల్ల చనిపోతే నిందితులను కాపాడేందుకు యత్నించారని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం బాధితుల పట్ల జోగి రమేశ్ అహంకారంగా ప్రవర్తించారన్నారు.

## 2019లో తెదేపా గెలిచి ఉంటే.. 2022 నాటికే పోలవరం పూర్తయ్యేది



- "2014-19 మధ్య పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి.
- వైకాపా హయాంలో పోలవరం విధ్వంసం జరిగింది
- ప్రాజెక్టు భవితవ్యాన్ని గత సీఎం ప్రశ్నార్థకంగా మార్చారు
- పడకేసిన పోలవరం ప్రాజెక్టును మా ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కించింది.




## వరదలకు మానవ నిర్మిత విపత్తే కారణం

- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ
- దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఎటువంటి సమన్వయం లేకుండా రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడమే ఈ పరిస్థితికి కారణమని
- డబ్బుతో ప్రాణ నష్టాన్ని పూడ్చలేం
- అయితే ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

## రాష్ట్రవ్యాప్తంగా పర్యటనకు జనసేనాని

- ఏపీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధమైన పవన్ కల్యాణ్..
- పార్వతీపురం జిల్లా కురుపాంలో ముందుగా పవన్ కల్యాణ్ పర్యటిస్తున్నారు.
- ఇటీవల అక్కడి గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యారు.
- దీంతో ఆ పాఠశాల పరిస్థితులను పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించనున్నారు
- ఈ నెలలోనే అన్ని జిల్లాల్లో పర్యటించాలని భావిస్తున్న జనసేన



**అమరావతి: బహుజన వేదిక**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధమయ్యారు. ఈ నెలలోనే అన్ని జిల్లాల్లో పర్యటించాలని భావిస్తున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ షెడ్యూల్‌ను రూపొందిస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి పవన్ కల్యాణ్ పర్యటన ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. పార్వతీపురం జిల్లా కురుపాంలో ముందుగా పవన్ కల్యాణ్ పర్యటిస్తున్నారు. ఇటీవల అక్కడి గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యారు. దీంతో ఆ పాఠశాల పరిస్థితులను పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించనున్నారు. ఆ తర్వాత పిఠాపురం, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వరుస పర్యటనలు చేయనున్నట్లు సమాచారం. అలాగే రాజోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొననున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే ఖరారు కానుంది.

# నవంబర్ 6 నుంచి బిహార్‌లో ఎన్నికలు




**దిల్లీ:** బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బిహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

**ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు ఉంటే..**

బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు "ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం" అని తెలిపారు.

ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు.

**8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు..**

ఏడు రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లోని అంతా, ఝార?ండ్‌లోని ఘట్‌శిలా, తెలంగాణలోని జూబ్లీహిల్స్, పంజాబ్‌లోని తర్న్‌తారన్, మిజోరంలోని దంపా, ఒడిశాలోని నౌపాధాతోపాటు జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని బడ్గామ్, నగ్రోటా స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయని ఈసీ వెల్లడించింది.

# కర్ణాటక గుహలో మగ్గిన చిన్నారులు




**ఇంటర్నెట్ డెస్క్:** కర్ణాటకలోని ఓ గుహలో పోలీసులకు చిక్కిన రష్యన్ మహిళ, ఆమె పిల్లలను స్వదేశానికి తరలించొద్దంటూ చిన్నారుల తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారులు, తమ తల్లితో గుహలో తలదాచుకుంటుంటే మీరు గోవాలో ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. మిమ్మల్ని కూడా ఎందుకు దేశం నుంచి పంపించకూడదో చెప్పాలంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషన్‌కు వెనక్కు తీసుకోవాలని తేల్చి చెప్పింది నీనా కుటీనా అనే రష్యా మహిళ తన ఇద్దరు పిల్లలతో గోకర్ణలోని రామతీర్థ గుహల్లో రహస్యంగా జీవిస్తూ జులై 11న పోలీసులకు చిక్కింది. రెండు నెలలుగా ఆమె గుహలోనే తలదాచుకుంటోందని పోలీసులు తెలిపారు. వారి వద్ద సరైన పత్రాలు ఏవీ లేవని అన్నారు. ప్రస్తుతం వారు పోలీసుల సంరక్షణలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రష్యా కాన్సులేట్ వారికి ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్స్‌ను కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే ఇజ్రాయెలీ జాతీయుడు డ్రోర్ ష్లోమో గోల్డ్‌స్టీన్ అనే వ్యక్తి ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తాను ఆ చిన్నారుల తండ్రినని తెలిపాడు. బిడ్డలను రష్యాకు తరలించకుండా కేంద్రానికి మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టును అభ్యర్థించారు. ఏడాది క్రితమే ఆయన తన బిడ్డలు కనిపించట్లేదంటూ గోవాలోని పానాజీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది. రష్యన్ మహిళ, ఆమె పిల్లలను కేంద్ర ప్రభుత్వం స్వదేశానికి తరలించొచ్చని తెలిపింది. ఇంతకాలం వారు గుహలో ఎందుకున్నారనే ప్రశ్నకు గోల్డ్‌స్టీన్ సంతృప్తికర సమాధానం ఇవ్వలేకపోయారని పేర్కొంది. తాను రష్యాకు వీలైనంత త్వరగా వెళ్లిపోయేందుకు నీనా కూడా సంసిద్ధత వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ గోల్డ్‌స్టీన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా కోర్టు మళ్లీ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఇలా కోరేందుకు మీకున్న హక్కు ఏమిటి? మీరు ఎవరు? మీరు ఆ బిడ్డలకు తండ్రి అనేందుకు అధికారిక డాక్యుమెంట్ ఉంటే చూపించండి. అసలు మిమ్మల్ని దేశం విడిచి వెళ్లాలని మేమెందుకు ఆదేశించవద్దో ముందు చెప్పండి' అని న్యాయస్థానం ఆగ్రహించింది. పిల్లలు గుహలో ఉంటే మీరు గోవాలో ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. 'ఎవరు పడితే వారు ఇక్కడికి వచ్చి ఉండిపోతున్నారు. ఇలాంటి వారికి భారత్ స్వర్గ ధామంగా మారిపోయింది' అని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. పిటిషన్‌ను ఉపసంహరించుకోమని గోల్డ్‌స్టీన్‌కు స్పష్టం చేసింది.

# వరదలకు మానవ నిర్మిత విపత్తే కారణం



**కోల్‌కతా:** రాష్ట్రంలో సంభవించిన వరదలకు, ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌లో తలెత్తిన దుర్భర పరిస్థితులకు దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) కారణమంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వరదలను ఆమె మానవ నిర్మిత విపత్తుగా అభివర్ణించారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఎటువంటి సమన్వయం లేకుండా రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడమే ఈ పరిస్థితికి కారణమని మమతా ఆరోపించారు. శనివారం నుంచి నమోదవుతున్న రికార్డు స్థాయి వర్షపాతం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న డార్జిలింగ్, చుట్టుపక్కల ప్రాంతాలలో డీవీసీ చేపట్టిన చర్యలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేశాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలు, కొండచరియలు విరిగిపడిన కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రూ. ఐదు లక్షల పరిహారం, ఒకరికి హోమ్‌గార్డ్ ఉద్యోగం ప్రకటించారు. డబ్బుతో ప్రాణ నష్టాన్ని పూడ్చలేమని, అయితే ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని ఆమె తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు బాగ్డోగ్రాకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడిన మమతా బెనర్జీ డీవీసీపై పలు ఆరోపణలు చేశారు. జార?ండ్‌ను వరదల నుంచి రక్షించేందుకు డీవీసీ మైథాన్,పాంచెట్ రిజర్వాయర్ల నుంచి ఇష్టం వచ్చినట్లుగా నీటిని విడుదల చేసిందని, ఇది దిగువ ప్రాంతమైన బెంగాల్‌లో పరిస్థితిని మరింత దారుణంగా మార్చిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. కేవలం 12 గంటల్లో 300 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని. దీని కారణంగా హైవేలు, వంతెనలు, ఇళ్లు ధ్వంసమయ్యాయన్నారు. కాగా డార్జిలింగ్‌లోని మిరిక్, సుఖియాపోఖ్రి, జోరెబంగ్లో, అలాగే జల్‌పాయ్‌గురి జిల్లాలోని నాగర్‌కట వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ తెలిపింది. ఇప్పటివరకు ఉత్తర బెంగాల్ వరదలలో 23 మంది మృతి చెందారని మమత తెలిపారు. డార్జిలింగ్, మిరిక్, కాలింపాంగ్‌లలో 18 మంది, నాగర్‌కటలో ఐదుగురు మృతి చెందారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. కాగా వరద ప్రభావిత జిల్లాల్లో చిక్కుకుపోయిన పర్యాటకులను తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం 45 బస్సులను ఏర్పాటు చేసింది. ఇప్పటికే దాదాపు 500 మంది పర్యాటకులను తరలించామని, మరో 250 మందికి సిలిగురిలో వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. డైమండ్ హార్బర్ నుండి తప్పిపోయిన ఒక వ్యక్తి మినహా మిగిలిన పర్యాటకులందరినీ రక్షించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. చిక్కుకుపోయిన పర్యాటకుల నుంచి డబ్బులు వసూలు చేయవద్దని, గదులు ఖాళీ చేయమని ఒత్తిడి చేయవద్దని హొటళ్లను ప్రభుత్వం ఆదేశించింది. ఆ ఖర్చులను తామే భరిస్తామని ప్రభుత్వం హామీనిచ్చింది.

# శబరిమల 'స్వర్ణ కుంభకోణం': సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం



**కొచ్చి:** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ బంగారు తాపడం పనుల్లో జరిగిన భారీ అక్రమాలపై కేరళ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ఏర్పాటు చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఆలయ ద్వారపాలకుల విగ్రహాల బంగారు తాపడంలో బంగారం బరువు తగ్గడం, ఆభరణాల నిర్వహణలో జరిగిన అక్రమాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'స్వర్ణ కుంభకోణం'పై ఏర్పాటైన సిట్‌కు కేరళ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) హెచ్ వెంకటేష్ నేతృత్వం వహిస్తారు. ఈ కుంభకోణంలో అవినీతి పాల్పడింది కేవలం ఉన్నికృష్ణన్ పొట్టి మాత్రమే కాదని, దేవాలయ ఆస్తులను నిర్వహించే దేవస్వం బోర్డు అధికారుల ప్రమేయం కూడా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) కింద శిక్షార్హమైన పలు నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని కోర్టు పేర్కొంది. సిట్ ఈ కుంభకోణంపై అత్యంత నిజాయితీతో, గోప్యంగా దర్యాప్తు నిర్వహించాలని, అసలు దోషులను బయటికి తీసుకురావాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వివాదానికి బలం చేకూర్చే ఒక కీలక అంశాన్ని హైకోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. 2019 డిసెంబర్ 9న ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) అధ్యక్షుడికి పంపిన ఒక ఈ మెయిల్‌ను కోర్టు పరిశీలించింది. శబరిమల గర్భగుడి, ద్వారపాలకుల విగ్రహాల బంగారు పనులు పూర్తయిన తర్వాత తన వద్ద కొంత అదనపు బంగారు పలకలు మిగిలాయని పొట్టి ఆ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ఆ అదనపు బంగారాన్ని ఒక పేద అమ్మాయి పెళ్లి కోసం వినియోగించడంపై దానిలో అభిప్రాయం కోరారు. ఈ ఈ మెయిల్ చూస్తుంటే పొట్టి వద్ద మిగులు బంగారం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అందుకే ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఆలయ పవిత్రతను కాపాడేందుకు దేవాలయ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు సిట్ దర్యాప్తు కీలకంగా మారనుంది.

## బీహార్ ఎన్నికల్లో 'ఆప్'..



**పట్నా:** బీహార్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ సోమవారం నాడు బీహార్ ఎన్నికల్లో పోటీచేసే 11 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. బీహార్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు 'ఆప్' గత జూలైలో ప్రకటించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆ పార్టీ ఇండియా కూటమిలో భాగమైనప్పటికీ, బీహార్ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. 'ఆప్' సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా బీహార్ ఎన్నికల్లో పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ధృవీకరించారు. బీహార్ ఎన్నికల్లో పోటీచేయబోయే 11 మంది అభ్యర్థుల జాబితా..

డాక్టర్ మీరా సింగ్ – బెగుసరాయ్ (బెగుసరాయ్)
యోగి చౌపాల్ – కుశేశ్వరస్థాన్ (దర్భంగా)
అమిత్ కుమార్ సింగ్ – తారయ్య (సరణ్)
భాను భారతీయ – కస్బా (పూర్ణియ)
శుభదా యాదవ్ – బేనిపట్టి (మధుబని)
అరుణ్ కుమార్ రజక్ – ఫుల్వారీ షరీఫ్ (పట్నా)
డాక్టర్ పంకజ్ కుమార్ – బంకీపూర్ (పట్నా)
అష్రఫ్ ఆలం – కిషన్‌గంజ్ (కిషన్‌గంజ్)
అఖిలేష్ నారాయణ్ ఠాకూర్ – పరిహార్ (సీతామర్హి)
అశోక్ కుమార్ సింగ్ – గోవింద్‌గంజ్ (మోతిహారి)
మాజీ కెప్టెన్ ధరమ్‌రాజ్ సింగ్ – బక్సర్ (బక్సర్)

2020 బీహార్ ఎన్నికల ఫలితాలు ఇలా..


మునుపటి(2020) బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. మొదటి దశ అక్టోబర్ 28, రెండవ దశ నవంబర్ 3, మూడవ దశ నవంబర్ 7. ఫలితాలు నవంబర్ 10 న ప్రకటించారు. భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) వెల్లడించిన వివరాల ప్రకారం, 2020 బీహార్ ఎన్నికల్లో ?మొత్తం పోలింగ్ శాతం 57.05గా ఉంది. మొదటి దశలో 55.68 శాతం, రెండవ దశలో 55.70 శాతం మూడవ దశలో 59.94 శాతం నమోదయ్యాయి. నాటి బీహార్ ఎన్నికల్లో అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) 125 సీట్లను గెలుచుకుని విజయం సాధించింది. రాష్ట్రీయ జనతాదళ్ నేతృత్వంలోని మహా కూటమి 110 అసెంబ్లీ నియోజకవర్గాలను గెలుచుకుంది.

## నేవీ అమ్ములపొదిలో మరో అస్త్రం



తీర ప్రాంతానికి చేరువలోని సాగరజలాల్లో శత్రు జలాంతర్గాముల ఉనికిని పట్టేసే యుద్ధనౌక 'అంద్రోత్' భారత నౌకాదళంలో చేరింది. విశాఖ నేవల్ డాక్‌యార్డ్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో రెండో 'యాంటీ–సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్' 'ఆంద్రోత్' జలప్రవేశం చేసింది. నేవీ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధర్కర్ ఆధ్వర్యంలో దీన్ని కమిషనింగ్ చేశారు. భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో ఇది మరో మైలురాయిగా నిలిచింది. కోల్‌కతాలోని ప్రభుత్వరంగ నౌకా నిర్మాణ సంస్థ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) దీన్ని రూపొందించింది. ఈ శ్రేణిలో ఇది రెండో యుద్ధనౌక. మొదటిది ఐఎన్ఎస్ అర్నాలా. అది జూన్ 18న లాంఛనంగా భారత నౌకాదళంలో చేరింది. లక్షదీవుల్లోని అంద్రోత్ అనే దీవి పేరును రెండో యుద్ధనౌకకు ఖరారు చేశారు. ఆంద్రోత్ యుద్ధ నౌకలో దేశీయంగా రూపొందించిన 30 ఎంఎం సర్ఫేస్ గన్ ఉంది. లోతు తక్కువగా ఉన్న జలాల్లోని జలాంతర్గాములను వేటాడే 16 అధునాతన నౌకలకు నేవీ ఆర్డర్ పెట్టింది. ఇందులో ఎనిమిదింటిని జీఆర్ఎస్ఈ ఉత్పత్తి చేస్తోంది. తీర ప్రాంతానికి చేరువలోని జలాలపై నిఘా వేసే సామర్థ్యం వీటికి ఉంది. విమానాలతో సమన్వయం చేసుకుంటూ శత్రు జలాంతర్గాములను వేటాడగలవు. అధునాతన పోరాట నిర్వహణ వ్యవస్థలు వీటి సొంతం. ఈ యుద్ధనౌకల్లో తేలికపాటి టోర్పిడోలు, జలాంతర్గామి విధ్వంసక రాకెట్లు ఉన్నాయి.

## ఫ్రాన్స్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం..
## పదవి చేపట్టిన నెలరోజులకే
## ప్రధాని సెబాస్టియన్ రాజీనామా



ఫ్రాన్స్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఫ్రాన్స్ నూతన ప్రధాని సెబాస్టియన్ లెకోర్ను తాజాగా రాజీనామా చేశారు. పదవి చేపట్టిన నెల రోజుల్లోనే అధికారం నుంచి ఆయన దిగిపోయారు గత నెల జాతీయ అసెంబ్లీలో జరిగిన విశ్వాస పరీక్షలో ప్రధాని ఫ్రాంకోయిస్ బేరౌ ఓడిపోవడంతో.. సెబాస్టియన్‌ను తదుపరి ప్రధానిగా అధ్యక్షుడు ఎమ్మాన్యువల్ మాక్రన్ నియమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత సెబాస్టియన్ ప్రధాని బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాజకీయ పార్టీలతో వారాల తరబడి సంప్రదింపులు జరిపిన అనంతరం ఆదివారం తన మంత్రివర్గాన్ని కూడా నియమించారు. నేడు మంత్రివర్గం తొలి సమావేశం కూడా నిర్వహించనుంది. మంత్రివర్గాన్ని నియమించిన గంటల వ్యవధిలోనే ప్రధాని సెబాస్టియన్ రాజీనామా చేయడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఆయన రాజీనామాను అధ్యక్షుడు మాక్రన్ ఆమోదించినట్లు తెలుస్తోంది. కాగా, గత రెండేళ్లలో ఫ్రాన్స్‌లో రెండుసార్లు తాత్కాలిక ప్రభుత్వం నడిచింది. ఫ్రాన్స్ పార్లమెంట్‌లో ప్రధాని విషయంలో భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ప్రధాని నియామకం మాక్రన్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతం ఆయన వద్ద రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. కొత్త ప్రధానిని నియమించడం లేదా జాతీయ అసెంబ్లీని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించడమే. గత రెండేళ్ల నుంచి ఇదే సమస్య వస్తున్నా.. ఎన్నికలు నిర్వహించేందుకు మాత్రం దేశాధ్యక్షుడు మొగ్గు చూపలేదు. ఒకవేళ ఈసారి ఎన్నికలకు వెళ్తే, ప్రభుత్వాన్ని రద్దు చేసిన 29 నుంచి 49 రోజుల మధ్య ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీ నుంచి ప్రధాని వ్యక్తిని అధ్యక్షుడు నియమిస్తారు.

# ఉద్యోగులను నడిరోడ్డుపై నిలబెడతారా బాబూ?

**తాడేపల్లి:** ఉద్యోగులను చంద్రబాబు మోసం చేయటంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన హయాంలో అమలు చేసిన కార్యక్రమాలు, చంద్రబాబు మేనిఫెస్టోని చూపుతూ ట్వీట్ చేశారు. "చంద్రబాబూ.. ఎన్నికలకు ముందు మీరు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు ఏమిటి? ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? తీపి తీపి మాటలతో అరచేతిలో వారికి వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా?. నడిరోడ్డుమీద నిలబెడతారా?.. ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. "మంత్రివర్గ సమావేశం జరిగిన ప్రతిసారి, ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీల అమలు గురించి, వారికి చెల్లించాల్సిన బకాయిల గురించి మీ నుంచి ప్రకటన వస్తుందని వాళ్లు ఆశగా ఎదురుచూడడం, చివరకు ఉసూరు మనిపించడం మీకు అలవాటుగా మారింది. కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధ అంతా భూ పందేరం మీద తప్ప, ప్రజల మీద, ఉద్యోగస్తుల మీద కాదు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రజలమీద, ఉద్యోగస్తుల మీద మీకున్నది కపట ప్రేమే. వారిని నమ్మించి వెన్నుపోటు పొడవటం, మీకు అలవాటే. మీరుపెట్టే బాధలు భరించలేక ఇప్పుడు వారంతా రోడ్డుమీదకు వస్తున్నారు. చంద్రబాబూ.. మీరు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. ఉద్యోగులకు మీరిచ్చిన హామీలు ఏమిటో ఒక్కసారి మీ మేనిఫెస్టో చూడండి. అందులో ఒక్కటైనా నెరవేర్చారా?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు.

..అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ అన్నారు. మరి ఇచ్చారా? మెరుగైన పిఆర్‌సీ అంటూ ఊదరగొట్టారు. మరి పిఆర్సీ సంగతి ఏమైంది?. మేం అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లోనే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాం. అంతేకాకుండా మా హయాంలోనే మేం పిఆర్సీ వేసి, దానికి ఛైర్మన్‌నుకూడా నియమిస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత, ఐఆర్ ఇవ్వకపోవడం ఒక మోసమైతే, ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందని ఉద్దేశ పూర్వకంగా పిఆర్సీ ఛైర్మన్‌ని వెళ్లగొట్టారు. ఆ తర్వాత కొత్తగా ఎవ్వరినీ నియమించకుండా ఉద్యోగస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారు. న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు. ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్‌ను పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిగురించి ప్రస్తావించడంలేదు. ఇప్పటిదాకా ఇవ్వాల్సిన 4డీఏలు మొత్తం పెండింగ్. దసరా పండుగకు డీఏలు క్లియర్ అవుతాయని ఉద్యోగస్తులందరూ ఎంతో ఎదురు చూశారు. ఇప్పుడు దీపావళి పండుగ కూడా వస్తోంది. కాని, ఇచ్చే ఆలోచన మీకున్నట్టు అనిపించడం లేదు. %జూా/ఖూా%లను పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పారు. కాని, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా దీనిమీద రివ్యూచేశారా? ..మా ప్రభుత్వ హయాంలో %జూా%కు గొప్ప ప్రత్యామ్నాయంగా ఉద్యోగులకోసం %ఖూా% తీసుకు వచ్చాం. ఇప్పుడు అదే విధానంలోకి కేంద్ర ప్రభుత్వం సహా పలు రాష్ట్రాలు వెళు_న్నాయి. మీరు.. %యూా%ను తీసుకువస్తామన్నారు. మాకంటే గొప్పగా చేస్తామన్నారు. కాని ఏమీ చేయకపోగా, ఉద్యోగస్తులను త్రిశంకు స్వర్గంలోకి నెట్టారు. మిమ్మల్ని నమ్మిన పాపానికి వారు తీవ్రంగా నష్టపోతున్నా, మీలో ఏ మాత్రం చలనం లేదు.

..ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన %ూ=జ% బకాయిలు, పెండింగ్ డీఏలు, %ఖాళీ, ూా+ూ×%, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవ్స్ లేదా ఎన్‌క్యాష్ మెంట్ లీవులు%ొ% వీటి కింద దాదాపు రూ.31వేల కోట్ల బకాయిలు పెట్టారు. తమకు రావాల్సినవాటికోసం ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్నా ఒక్కపైసా కూడా ఇవ్వకపోవడంతో, వారంతా నరకయాతన అనుభవిస్తున్నారు.

### చంద్రబాబు మోసాలపై వైఎస్ జగన్ ఫైర్

..ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఏ తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తారో తెలియడం లేదు. ప్రతినెలా జీతాలకోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. కరోనా వల్ల తలెత్తిన ఆర్థిక సంక్షోభాల సమయంలోనూ మేం ఉద్యోగులకు జీతాలు సకాలంలోనే ఇవ్వగలిగాం. ఆరోజు మాపై మీరు తప్పుడు ప్రచారాలు చేశారు. ఇవాళ అలాంటి దారుణమైన పరిస్థితులు లేకపోయినా జీతాలు ఇవ్వలేకపోతున్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీదాన్ని అమలు చేయడంలేదు.

..మీరు అధికారంలోకి రాగానే వాలంటీర్లకు ఇచ్చే జీతాలు రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచుతామంటూ హామీ ఇచ్చి, కుట్రపన్ని, వారి పొట్టకొట్టి, ఇప్పుడు రోడ్డుమీద పడేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకూ మేలు చేస్తాం అని, వారినీ ఇప్పుడు రోడ్డు ఎక్కేలా చేశారు. విలేజ్ క్లినిక్కులూ, పీహెచ్‌సీలు మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రులన్నింటినీ నిర్వీర్యం చేశారు. జీరో వేకెన్సీతో ప్రజలకు తోడుగా ఉండే వైద్య శాఖను రోడ్డున పడేశారు.

.మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీలో పనిచేస్తున్న దాదాపు 52 వేల మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేశాం. ఇతర శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌ను కూడా మొదలుపెట్టాం. అర్హులైన 10,117 మందిని గుర్తించాం. వీరిలో 3,400 మందికి అపాయింట్ మెంట్ ఆర్డర్లు కూడా మా హయాంలోనే ఇచ్చాం. మిగిలిన వారికి అన్ని ప్రక్రియలు ముగిసినా కూడా ఇప్పటి వరకు అపాయింట్ మెంట్లు ఇవ్వకుండా, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

..అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కష్టాన్ని దోచుకునే అరాచక విధానాలకు స్వస్తిపలుకుతూ, వారికోసం ఆప్కాస్‌ను తీసుకు వచ్చి దళారీ వ్యవస్థను అంతం చేశాం. దాదాపు లక్ష మందికి సకాలానికే ఎలాంటి కత్తిరింపులు లేకుండా వారి జీతాలను, క్రమం తప్పకుండా ప్రతినెలా ఒకటోతారీఖునే ఇచ్చేవాళ్లం. ఇప్పుడు ఆప్కాస్‌ను రద్దుచేసి మళ్లీ దళారీ వ్యవస్థను తీసుకువస్తున్నారు. ఇంతకంటే అన్యాయం ఏముంటుంది? మేం అధికారంలోకి వచ్చిన వెంటనే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారందరికీ జీతాలు పెంచాం. మేం రాకమునుపు వరకూ, వీరి జీతాల చెల్లింపుల బిల్లు నెలకు రూ.1,100 కోట్లు అయితే, మేం వచ్చిన తర్వాత దాన్ని రూ.3వేల కోట్లకు పెంచాం.

..ఉద్యోగులకు %జుూ% కింద ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకపోవడంతో ఆస్పత్రులన్నీ వైద్యాన్ని నిరాకరిస్తున్నాయి. పేరుకు హెల్త్ కార్డులున్నా దానివల్ల ప్రయోజనం లేకుండా పోతోంది. %జుూ% కోసం ప్రభుత్వం తనవాటాగా ఇవ్వాల్సిన దాన్ని ఇవ్వకపోవడమే కాదు, తమ వాటాగా ఉద్యోగులు చెల్లించిన దాన్నికూడా విడుదలచేయడం లేదు. ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా?. చంద్రబాబుగారూ.. దాదాపు రెండేళ్ల కాలంలో ఉద్యోగులకైనా, ప్రజలకైనా మీరు వెన్నుపోటే పొడిచారు. వారికిచ్చిన హామీలన్నీ మోసాలుగా మారిపోయాయి. అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డెక్కుతూ మిమ్మల్ని ఎండగడుతున్నారు" అంటూ వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు.

# వైసీపీ సరెండర్ పాలిటిక్స్

**విజయవాడ :** ప్రతిపక్షంగా వైసీపీ పూర్తిగా విఫలమయింది. అసలు ప్రభుత్వంపై పోరాటం అనే మాటను మర్చిపోయింది. ఇంట్లో ఖాళీగా పడుకున్నారు? అంటే సరే భయం ..లేకపోతే ఇప్పుడు పోరాడి ప్రయోజనం ఏమీ లేదని అనుకుంటారు. కానీ ప్రభుత్వానికి మేలు జరిగే అంశాలపై పోరాడుతున్నారు. అలాంటి వాటిపై ఎంత ఎక్కువ చర్చ జరిగితే ప్రభుత్వానికి మేలు జరిగుతుందో అలాంటి అంశాలను ఎంచుకుని రాజకీయాలు చేస్తున్నారు. మెడికల్ కాలేజీల అంశంపై వైసీపీ చేస్తున్న పోరాటం చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. టీడీపీ కోసం పోరాటం చేస్తున్నట్లుగా ఉందని సెటైర్లు వేస్తున్నారు.మెడికల్ కాలేజీలను ప్రైవేటు వరం చేస్తున్నారని జగన్ రెడ్డి అంటున్నారు. తాను కట్టించేశానని ? వాటిని అమ్మేస్తున్నారని అంటున్నారు. తాను కట్టించిన వాటిని చూసేందుకు ప్రత్యక్ష పర్యటనకు వెళ్తున్నారు. ఆయన ఎంత మాత్రం కట్టించారో అందరూ చూశారు. ఇంకా పునాదులు కూడా దాటలేదు. భవనాలు కడితే సరిపోదు.. మెడికల్ కాలేజీ అంటే.. ఓ వ్యవస్థ ఉండాలి.. క్వాలిటీ విద్య ఉండాలి.. అవి లేకపోతే ఇంజినీర్లు వచ్చినట్లుగా డాక్టర్లు వస్తారు..కానీ ప్రయోజనం ఏమిటి?. ఈ మాత్రం సాధారణ ప్రజలకూ తెలుసు. ప్రభుత్వ ఆస్పత్రులు ఎలా ఉన్నాయో అందరూ చూస్తున్నారు. అదే ప్రైవేటులో ఉంచి పేదలకు ఉచితంగా సేవలు .. అతి తక్కువకు నాణ్యమైన వైద్యం అందించే ఏర్పాటు చేస్తే ఎంత బాగా ఉంటుందో ప్రజలకు తెలుసు. అందుకే వైసీపీ.. మెడికల్ కాలేజీల ఇష్యూకు ప్రజల్లో స్పందన లేదుఅదే సమయంలో వైద్య విద్య అనే దానికి చాలా మందికి డిస్ కనెక్ట్ అయిపోయారు. కేవలం డాక్టర్ టార్గెట్ పెట్టుకుని ఏళ్ల తరబడి ప్రయత్నించేవారు స్వల్పమే. అలాంటి వారికి ఇప్పుడు ఉన్న విధానం మంచిదే అనిపిస్తోంది. పీపీపీకి ఇచ్చినా అందులో ప్రభుత్వం చేతిలో పూర్తిగా ఉన్నప్పుడు ఉన్న కోటాలోనే సీట్ల కేటాయింపు ఉంటుంది. పేదలకు ఒక్క సీటు కూడా నష్టం జరగదు. జగన్ రెడ్డి ఇచ్చిన జీవో ప్రకారమే ఉంటాయి. మరి ఎక్కడ అన్యాయం జరుగుతుందన్నది వైసీపీ చెప్పలేకపోతోంది. ఇప్పుడు మెడికల్ కాలేజీల వల్ల ఏమైనా చర్చ జరిగితే.. పీపీపీ మంచిదే అన్న వైపే జరుగుతున్నాయి. ఇది వైసీపీ .. టీడీపీకి చేసిన మేలు.ఎక్కువ మంది ప్రజల్ని ప్రభావితం చేసే అంశాలపై రాజకీయం చేసి.. తమ బలం పెంచుకోవాలని ఏ ప్రతిపక్షమైనా అనుకుంటుంది. కానీ వైసీపీ తీరు భిన్నంగా ఉంది. ప్రభుత్వం చేసే పనుల్లో మంచి ఎక్కువ గా ఉందని.. అందరికీ తెలిసేలా చేయడానికి.. చర్చ జరిగేలా చేయడానికి రాజకీయాలు చేస్తోంది. వైసీపీ ఇంతలా ఎందుకు సరెండర్ అవుతుందోనని .. కరుడు గట్టిన వైసీపీ నేతలు కూడా ఫీలవుతున్నారు. ఇలాంటి రాజకీయాలు చేయ డం కన్నా.. ఇంట్లో పడుకోవడం మంచిదని అనుకుంటున్నారు.



### జగన్ యూరప్ టూర్ ? ఈ సారి ఎంత మంది ?

జగన్ రెడ్డి వచ్చే వారం మూడు రోజుల షో చేసి యూరప్ వెళ్లబోతున్నారు. ఒక రోజు పార్టీ నేతల సమావేశంలో పాత స్క్రిప్ట్ చదవనున్నారు. మరో రోజు ఓ పెళ్లికి వెళ్లి సీఎం సీఎం నినాదాలు చేయించుకోనున్నారు. మరో రోజు అనకాపల్లిలో తాను కట్టేశానని చెప్పుకుంటున్న మెడికల్ కాలేజీని చూసి రానున్నారు. ఆ తర్వాత యూరప్ పర్యటనకు వెళ్తారు. నెలాఖరులోనే వస్తారు. అయితే ఈ సారి ఆయన పర్యటనలో ఉండగా ఎంత మంది ఎంపీలు రాజీనామా చేయబోతున్నారు అనే చర్చ ప్రారంభమయింది.గతంలో ఆయన ఓ సారి విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు విజయసాయిరెడ్డి గుడ్ బై చెప్పారు. అంతకు ముందు ఇద్దరు ఎంపీలు అలాగే రాజీనామా చేశారు. ఈ సారి యూరప్ పర్యటనకు వెళ్తుంటే ఎవరు గుడ్ బై చెప్పబోతున్నారన్న గుసగుసలు అందుకే ప్రారంభమయ్యాయి. రాంకీ సంస్థల యజమాని.. జగన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు ఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి పై గతంలోనే ప్రచారం జరిగింది. కానీ ఆగిపోయారు. పెద్దగా ఖండించలేదు. అలాగే మరో ఇద్దరు ఎంపీలపైనా అనుమానాలు ఉన్నాయి.తన పార్టీ నేతల్ని జగన్ రెడ్డే బీజేపీలోకి పంపుతున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. బీజేపీ దగ్గర నుంచి వ్యక్తిగతంగా ప్రయోజనాలు పొంది.. ఇలా ఎంపీలను ఆ పార్టీలోకి పంపుతున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. జగన్ దేశంలో లేకపోతే సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు చేయాల్సిన రాజకీయాలు చేస్తారు. అందుకే.. ఖచ్చితంగా కొన్ని కీలక పరిణామాలు ఉంటాయని మాత్రం గట్టిగా నమ్ముతున్నారు

# ముద్రగడకు కీలక పదవి

**కాకినాడ :** వైసీపీలో పార్టీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభానికి జగన్ పెద్దబాధ్యతలను అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్న కాలంలో ఆయనకు పార్టీలో కీలకమైన పదవి ఇస్తారని అంటున్నారు. ప్రధానంగా కాపు సామాజికవర్గం ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ముద్రగడకు కీలక పదవి ఇవ్వాలని జగన్ ఇప్పటికే నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో బాధపడుతూ కొన్నాళ్లు ఇబ్బందిపడి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. కిర్లంపూడిలోని ఆయన సొంత నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. రెండు మూడు నెలల్లో ఆయన యాక్టివ్ అయినవెంటనే ముద్రగడకు కీలక బాధ్యతలను అప్పగిస్తారని అంటున్నారు.... ఇప్పటికే శాసనమండలిలో విపక్ష నేతగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను నియమించారు. ఆయన కూడా కాపు సామాజికవర్గమే.అయితే ఆయన ఉత్తరాంధ్ర జిల్లా నేతగానే గుర్తిస్తారు. ప్రధానంగా ఎక్కువ స్థానాలున్న తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలపై బొత్స సత్యనారాయణకు పట్టు లేదు. దీంతో ముద్రగడకు ముఖ్యమైన పదవిని అప్పగించి ఆ రెండు జిల్లాల్లో పర్యటించేలా జగన్ వర్క్ అవుట్ చేస్తున్నారని సమాచారం. రెండు జిల్లాల్లోని అన్ని నియోజకర్గాలను ముద్రగడ తిరగడమే కాకుండా ఇటీవల జరిగిన పరిణామాలను కూడా వివరించేందుకు ముద్రగడను ఉపయోగించుకోవాలని జగన్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ముద్రగడ తో కొంత ఈ రెండు జిల్లాల్లో పార్టీకి హైప్ వస్తుందని భావిస్తున్నారు. .. ఇటీవల అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చిరంజీవి చేసిన వ్యాఖ్యలతో పాటు.. తర్వాత చిరంజీవి చేసిన ప్రకటన కూడా కాపు సామాజికవర్గంలోకి బలంగా వెళ్లింది. కాపు సామాజికవర్గంలో అత్యధిక మంది నందమూరి బాలకృష్ణ మీదనే అసంతృప్తిగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఇది కూటమిపై పడు?తుందా? ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై దాని ప్రభావం ఉంటుందన్న అభిప్రాయంతో వైసీపీ ఉంది. చంద్రబాబు నాయుడు సభలో ఉండి చిరంజీవి చేసిన వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించకపోవడం, పవన్ కల్యాణ్ కూడా చిరుపై చేసిన వ్యాఖ్యలపై రెస్పాండ్ కాకపోవడంతో ఉన్న అసంతృప్తిని ముద్రగడ ద్వారా క్యాష్ చేసుకోవాలన్నది జగన్ ఆలోచనగా ఉంది. మరి జగన్ ఆ రెండు జిల్లాలకు సంబంధించి ఎలాంటి పదవి ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ముద్రగడను ఇప్పటికే పీఏసీ మెంబర్ గా ఉన్నారు. త్వరలోనే కీలక పదవి ఆయన దరి చేరబోతుందన్న వార్తలు అందుతున్నాయి.

## విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణం

-మొదటిపేజీ తరువాయి

సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమంపై మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్ఎండీ ఫరూఖ్, సవిత, ఆయా శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు.

**త్వరలో అందుబాటులోకి 100 స్వచ్ఛరథాలు: సీఎం చంద్రబాబు**

రాష్ట్రాన్ని జనవరి 1 నాటికి వ్యర్థాల రహితం(జీరో వేస్ట్)గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. త్వరలో 100 స్వచ్ఛ రథాలు అందుబాటులోకి తెస్తామన్నారు. విద్యార్థుల్లో చెట్లు పెంచే అలవాటును ప్రోత్సహిస్తున్నామన్న ఆయన.. యూజ్ –రికవర్– రీయూజ్ పాలసీని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## 2019లో తెదేపా గెలిచి ఉంటే..
## 2022 నాటికే పోలవరం పూర్తయ్యేది

**దిల్లీ:** వైకాపా హయాంలో పోలవరం విధ్వంసం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర జల్‌శక్తి మంత్రి నేతృత్వంలో దిల్లీలో కీలక సమావేశం జరిగింది. ప్రాజెక్టు పురోగతి, నిధులు విడుదల, పునరావాసంపై సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "2014–19 మధ్య పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి. వైకాపా హయాంలో పోలవరం విధ్వంసం జరిగింది. ప్రాజెక్టు భవితవ్యాన్ని గత సీఎం ప్రశ్నార్థకంగా మార్చారు. పడకేసిన పోలవరం ప్రాజెక్టును మా ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కించింది. సీఎం చంద్రబాబు తొలి క్షేత్రస్థాయి పర్యటన కోసం పోలవరానికి వెళ్లారు. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు. నూతన డయాఫ్రమ్ వాల్ పనులు 56 శాతం పూర్తయ్యాయి. భారీ వర్షాలు పడుతున్నా పనులు ఆగలేదు. గడువులోగా పోలవరం పూర్తి చేయాలనే చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. 2019లో తెదేపా గెలిచి ఉంటే.. 2021–22 నాటికే పోలవరం పూర్తయ్యేది. వైకాపా హయాంలో రివర్స్ టెండరింగ్ పేరిట పోలవరం పనులు ఆపేశారు" అని మంత్రి విమర్శలు గుప్పించారు.

## వ్యూహం లేని ప్రచారం..

**విజయవాడ :** వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రస్తుతం తగిన వ్యూహం లేకుండా ముందుకెళ్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆత్రుతతో, సరైన ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్న కొందరు సోషల్ మీడియా కార్యకర్తల చర్యలు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ఒక శక్తివంతమైన ఆయుధంగా మారిన నేపథ్యంలో వైసీపీ దానిని సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వైసీపీ ఆవిర్భావం నుంచే సోషల్ మీడియాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. 2014 నుండి 2019 వరకు పార్టీ సోషల్ మీడియా సైనికులు ఆన్‌లైన్ వేదికలపై తీవ్రమైన ప్రచారం చేశారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పులను వెలికి తీసి, ప్రజల్లో పార్టీకి విశ్వాసం పెంచే దిశగా కృషి చేశారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో వైసీపీ భారీ విజయాన్ని సాధించిందని చెప్పవచ్చు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియా విభాగం నియంత్రణ తప్పినట్లుగా కనిపించింది. పార్టీ ఆధీనంలో ఉన్న పేజీల్లో అసభ్య పదజాలం, అనవసర విమర్శలు, నిర్ధారణలేని సమాచారం ఎక్కువగా రావడం ప్రారంభమైంది. దీని వల్ల పార్టీ ఇమేజ్ దెబ్బతిన్నదనే అభిప్రాయం ఎక్కువగా వినిపించింది.2024 ఎన్నికల్లో వైసీపీ ఎదుర్కొన్న తీవ్ర పరాజయానికి కూడా సోషల్ మీడియా దుర్వినియోగం ఒక కారణమని అనేక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల తరువాత కూడా కొందరు పాత అలవాట్లను వదలకపోవడం వల్ల పోలీసులు కేసులు నమోదు చేయడం, అరెస్టులు జరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ అధినాయకత్వం సోషల్ మీడియా కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, "హద్దులు దాటొద్దు" అని హెచ్చరించినప్పటికీ, కొందరు మాత్రం అభిమానంతో, ఆవేశంతో చేస్తున్న పోస్టులు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయిఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దీనికి ఉదాహరణలుగా నిలిచాయి. రాజధాని అమరావతి ప్రాంతంలో వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులపై వైసీపీ సోషల్ మీడియా వర్గాలు ప్రచారం చేయగా, ఇతర రాష్ట్రాల ఫొటోలను వాడడం వల్ల విమర్శలు ఎదురయ్యాయి. అలాగే ఆసియా కప్ సందర్భంగా క్రికెటర్ తిలక్ వర్మ (తో జగన్ ఉన్నట్లు ఒక ఫొటోను వైరల్ చేయడం తీవ్ర విమర్శల పాలైంది. అసలు ఆ ఫొటో నిజం కాదని బయటపడటంతో ప్రభుత్వం అనుకూల మీడియా వైసీపీపై ఫేక్ ప్రచారం చేస్తున్నదని దాడి చేసింది.ఈ సంఘటనల వల్ల పార్టీ సోషల్ మీడియా విభాగం సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం సరైన మార్గనిర్దేశం ఇవ్వకపోవడంతో జగన్‌కి తెలియకుండానే ఆయన ప్రతిష్ఠ దెబ్బతింటోందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ సోషల్ మీడియా నిర్వహణపై కఠిన నియంత్రణలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశముందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## మహిళా ఓటు బ్యాంక్ పై కన్ను



**రాజమండ్రి :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీ వర్గాలు చెప్పాయి. అందువల్ల మహిళలు తమకు పూర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా "మహిళా పార్టీ" అనిపించుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే "సూపర్ సిక్స్" కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, "తల్లికి వందనం" పథకాలను అమలు చేస్తున్నారు. దసరా సందర్భంగా మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం.అవి ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకితభావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. మహిళలకు అందిస్తున్న ఈ సహాయాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయో, ఎవరికీ నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

# సంపాదకీయం

## విశ్వమానవ ఉత్సవం

ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. వ్యవసాయ రంగంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన పత్తి పంట కేవలం వస్త్ర పరిశ్రమకే కాదు, కోట్లాది మంది రైతుల జీవనాధారంగా నిలుస్తుంది. తెల్ల బంగారం అని పిలువబడే ఈ పంటకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం కల్పించడం లక్ష్యంగా ఐక్యరాజ్య సమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐక్యరాజ్య సమితి వాణిజ్యాభివృద్ధి సదస్సు వంటి అంతర్జాతీయ సంస్థలు కలిసి 2019లో మొదటిసారిగా ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ప్రారంభించాయి. 2019 అక్టోబర్ 7న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో జరిపారు. పత్తి ఉత్పత్తి దారులు, వ్యాపారులు, దుస్తుల తయారీ పరిశ్రమ, రైతులు, మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ పంట ప్రాధాన్యాన్ని గుర్తు చేసుకునే రోజు ఇది. పత్తి కేవలం ఒక పంట మాత్రమే కాదుబీ అది లక్షలాది మంది రైతుల జీవనాధారం, దుస్తుల పరిశ్రమకు మూలాధారం, ప్రపంచ వ్యాపార చరిత్రలో ఒక ప్రధాన విభాగం.ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం పత్తి పంట యొక్క ప్రాధాన్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించటం, దాని ఉత్పత్తి, వ్యాపారం, పర్యావరణ అనుకూలత, ఆర్థిక ప్రాధాన్యతలపై అవగాహన కల్పించడం. పత్తి రైతులు ఎదుర్కొనే సమస్యలు, ధరల మార్పులు, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలపై చర్చించటానికి, స్థిరమైన సాగు పద్ధతులను ప్రోత్సహించటానికి ఈ దినోత్సవం ఒక అంతర్జాతీయ వేదికగా నిలుస్తుంది.ప్రపంచ వ్యాప్తంగా ఎనభైకి పైగా దేశాలు పత్తిని సాగు చేస్తున్నాయి. చైనా, భారతదేశం, అమెరికా, బ్రెజిల్, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాలు ప్రధాన ఉత్పత్తిదారులు. వీటిలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పత్తి సాగు దేశంగా నిలుస్తుంది. దేశంలోని మహారాష్ట్ర, తెలంగాణ, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు పత్తి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఎండ ప్రాంతాలు, వర్షాధారిత భూభాగాలు పత్తి సాగుకు అత్యంత అనుకూలమైనవిగా గుర్తించబడ్డాయి. భారతదేశం ప్రపంచ పత్తి ఉత్పత్తిలో కీలక స్థానం కలిగి ఉంది. చైనా తరువాత భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారు. దేశవ్యాప్తంగా సుమారు 130 లక్షల హెక్టార్ల భూమిలో పత్తి సాగు జరుగుతోంది. సంవత్సరానికి సగటున 360-400 లక్షల గింజల బేళ్ల ఉత్పత్తి అవుతుంది. ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు ప్రధాన పత్తి ఉత్పత్తి ప్రాంతాలు. భారతదేశం ప్రపంచ పత్తి ఎగుమతుల్లో కూడా మొదటి మూడు స్థానాల్లో ఉంటుంది. "మేడ్ ఇన్ ఇండియా కాటన్" అనే పేరుతో భారత పత్తి ప్రపంచ మార్కెట్లో నాణ్యతకు ప్రతీకగా నిలుస్తోంది. పత్తి పంట కేవలం వస్త్ర తయారీకి మాత్రమే కాకుండా అనేక అనుబంధ రంగాలకు ప్రాణాధారంగా నిలుస్తుంది. పత్తి విత్తనాల ద్వారా నూనె, పిండి, పశువుల మేత తయారీ జరుగుతుంది. అలాగే టెక్స్టైల్ మిల్లులు, హ్యాండ్లూమ్ పరిశ్రమలు, తాడు తయారీ, మెడికల్ కాటన్ ఉత్పత్తులు వంటి అనేక రంగాలకు పత్తి ప్రధాన ముడి సరుకుగా ఉంది. ఈ విధంగా పత్తి పంట దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థంభంగా నిలుస్తుంది. ప్రపంచ పత్తి దినోత్సవం సందర్భంగా పత్తి రైతుల సంక్షేమం, వారికి సరైన ధర భరోసా, కొత్త రకాల విత్తనాల అభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగం, పర్యావరణ అనుకూల సాగు విధానాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు చర్చలు నిర్వహిస్తాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ పరిధిలో ప్రారంభమైన "కాటన్-4" ప్రాజెక్టు (బుర్కినా ఫాసో, చాద్, మాలి, నైజర్) పత్తి ఉత్పత్తి దేశాల అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి కోసం రూపొందించ బడింది. పత్తి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడే పంట. ఇది సహజమైన, బయో డిగ్రేడబుల్ ఫైబర్ కావడంతో ప్లాస్టిక్, పాలిస్టర్ వంటి కాలుష్య కారక పదార్థాలకు ప్రత్యామ్నాయం అందిస్తుంది. పత్తి ద్వారా తయారయ్యే వస్త్రాలు పర్యావరణానికి మేలు చేసే స్థిరమైన వినియోగ పదార్థాలుగా నిలుస్తాయి. "కాటన్ ఈజ్ లైఫ్" అనే నినాదం పత్తి మనిషి జీవితంలో ఉన్న అంతర్భాగాన్ని ప్రతిబింబిస్తుంది.భారతదేశంలో ఈ రోజు సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు పత్తి రైతుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణలు, విత్తనాల ప్రదర్శనలు, ఎగుమతుల ప్రోత్సాహం, టెక్స్టైల్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాల పరిచయం వంటి అనేక కార్యక్రమాలు ఈ రోజున నిర్వహించ బడతాయి. పత్తి పంట కేవలం వ్యవసాయం కాదు, అది గ్రామీణ భారత ఆర్థిక జీవితానికి నాడిగా ఉంది. రైతుల కృషి, కూలీల శ్రమ, పరిశ్రమల అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ "రైతుల కృషి, కూలీల శ్రమ, పరిశ్రమల అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణఈ అన్ని కలిపి పత్తిని నాగరికతకు ప్రతీకగా నిలుస్తాయి." అందువల్ల అక్టోబర్ 7 ప్రపంచ పత్తి దినోత్సవం కేవలం ఒక పంటకు గౌరవ దినం కాదుబీ అది రైతుల శ్రమకు, ప్రకృతి ప్రసాదానికి, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అంకితమైన విశ్వమానవ ఉత్సవం. తెల్ల బంగారం అయిన పత్తి సమృద్ధి మానవ సమాజ అభివృద్ధికి మూలాధారం.

# శ్రామికుల చైతన్యాన్ని పెంచే శ్రామిక దినోత్సవం


ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం శ్రామికుల హక్కులు, సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం, సమాన అవకాశాలు, న్యాయపరమైన వేతనం, సామాజిక భద్రత వంటి అంశాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తించడానికి, ప్రోత్సహించడానికి, శ్రామికుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి ప్రత్యేక వేదికగా మారింది. ఇది కేవలం ఒక సాంప్రదాయ, గుర్తింపు రోజు మాత్రమే కాదు. ప్రతి దేశం, ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి శ్రామికుల హక్కులు, భద్రత, గౌరవం కోసం కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేసుకునే, చైతన్యం పెంచే, సమాజంలో సమానత్వం, న్యాయం, శాంతి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి ముఖ్యమైన ఒక వేదిక. మంచి పని అంటే కేవలం జీతం పొందే అవకాశం మాత్రమే కాదు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకారం, ఇది వ్యక్తికి సామాజిక గౌరవం, భద్రత, వృత్తిపరమైన అభివృద్ధి, జీవన ప్రమాణాలను మెరుగుపరచే అవకాశాలను కల్పించే పని పరిస్థితులను సూచిస్తుంది. మంచి పని లక్షణాల్లో సరసమైన వేతనం, పని స్థలంలో హక్కులు, సామాజిక భద్రత, భద్రత కలిగిన పని వాతావరణం, సమాన అవకాశాలు ముఖ్యంగా ఉంటాయి. సరసమైన వేతనం అంటే పనికి తగిన, గౌరవంగా జీవించడానికి సరిపడే వేతనంబీ పని హక్కులు అంటే యూనియన్లలో చేరే, సమిష్టి బేరసారాలు చేసుకునే హక్కుతో పాటు ప్రాథమిక హక్కులను గౌరవించడంబీ సామాజిక భద్రత అంటే ఆరోగ్య సంరక్షణ, పెన్షన్, సెలవులు, ప్రసూతి సెలవులు వంటి రక్షణలను కల్పించడంబీ పని భద్రత అంటే సురక్షితమైన, ప్రమాదము లేనిది, ఆరోగ్యకరమైన వాతావరణంబీ సమాన అవకాశాలు అంటే లింగం, జాతి, మతం ఆధారంగా వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశం కల్పించడం. ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవం 2008లో అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమై, శ్రామికుల హక్కుల పరిరక్షణ, సమాజంలో సమానత్వం, ఆర్థిక వృద్ధికి పునాదులు వేయడానికి కీలకంగా మారింది. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ర్యాలీలు, చర్చా



కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో శ్రామికుల సమస్యలు, నూతన శ్రామిక విధానాలు, భద్రతా మార్గదర్శకాలు, యువ శ్రామికుల పరిస్థితులు, స్త్రీ శక్తి ఉద్యోగాల్లో సమన్వయం వంటి అంశాలను చర్చిస్తారు. ప్రధానంగా శ్రామికుల హక్కుల పరిరక్షణ, సమాన జీతాలు, పని వేళల నియంత్రణ, స్త్రీ-పురుషుల సమాన అవకాశాలు, సురక్షిత పని వాతావరణం, ప్రమాదాల నివారణ, వృత్తిపరమైన గుర్తింపు, ఉద్యోగ సంఘాల మద్దతు, ఆర్థిక స్థిరత్వం, సమాజంలో సమానత్వం వంటి అంశాలను ప్రాధాన్యం ఇస్తారు. ఈ విధంగా ప్రతి పని స్థలం వ్యక్తులకు గౌరవప్రదమైన, భద్రత కలిగిన, సమానత్వంతో కూడిన పని పరిస్థితులను కల్పించ గలుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో ఈ రోజును జరుపుకుంటారు. దీని ద్వారా శ్రామికులు మరియు కార్మిక సంఘాలు శాంతి, ప్రజాస్వామ్యం, సమానత్వం, భద్రత కలిగిన పని స్థలాలను సృష్టించడంలో తమ కృషిని కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకుంటారు. భారత దేశంలో, అనధికారిక రంగంలో పనిచేసే శ్రామికులు, మహిళా శ్రామికులు, యువ శ్రామికులు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం భారతదేశంలో కూడా శ్రామికుల హక్కుల పరిరక్షణకు, సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం సృష్టించడానికి ఒక ముఖ్యమైన వేదికగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 2.78 మిలియన్ల మంది శ్రామికులు పని సంబంధిత గాయాలు, వ్యాధుల కారణంగా మరణిస్తారు. 374 మిలియన్ల మంది గాయపడ్డారు. ఈ గణాంకాలు శ్రమ భద్రతా మార్గదర్శకాలు, శ్రామిక హక్కుల పరిరక్షణ, సురక్షిత పని వాతావరణం అవసరాన్ని స్పష్టంగా చూపుతాయి. మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం శ్రామికులు జీవన ప్రమాణాలను పెంచే, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడంలో, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో కీలకంగా మారింది. ఇది ప్రతి వ్యక్తి, ప్రతి సమాజం, అంతర్జాతీయ స్థాయిలో సమానమైన, భద్రత కలిగిన, గౌరవ ప్రదమైన పని పరిస్థితులను సాధించే పునాదిని సృష్టిస్తుంది. ఈ సందర్భం ప్రతి దేశం, ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి శ్రామికుల హక్కులు, భద్రత, గౌరవం కోసం కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేసుకోవడానికి గొప్ప అవకాశం. మన సమాజం, వృత్తిపరంగా ఎదుగుతున్న ప్రతి వ్యక్తి ఈ దినోత్సవం ద్వారా మంచి పని, సమానత్వం, భద్రత మరియు గౌరవం కోసం చురుకుగా కృషి చేయాలి.

# తెలుగు భాషా మార్గదర్శకులు

తెలుగు సాహిత్య చరిత్రలో భాషా శాస్త్ర పరిశోధనలకు, విద్యా రంగాభివృద్ధికి, సాహిత్య సృజనకు జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయ పండితుడు గంటి జోగి సోమయాజి. ఆయన ఒక సమగ్ర పండితుడు ం భాషావేత్త, కవి, గురువు, కులపతి, తాత్త్వికుడు. తెలుగు భాషను శాస్త్రీయంగా విశ్లేషించి దాని మూలాలు, వ్యాకరణం, రూప నిర్మాణం, ధ్వన్యాత్మక స్వరూపం వంటి అంశాలను సునిశితంగా పరిశీలించి తెలుగు భాషా శాస్త్రానికి స్థిరమైన పునాదిని ఏర్పరచిన మహామేధావి. గంటి జోగి సోమయాజి 1900 అక్టోబరు 7న అప్పటి విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లిలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, అప్పల నరసింహం. బాల్యంలోనే సంస్కృతం, తెలుగు భాషలపై ఆసక్తి కలిగిన ఆయన విద్యాభ్యాసం విజయనగరం మహారాజా కళాశాలలో సాగింది. 1917-19 మధ్య రసాయన శాస్త్రంలో బీఎస్సీ పూర్తి చేసి, తరువాత 1921లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1926లో తెలుగు, సంస్కృత భాషలలో విద్వాన్ డిగ్రీతో పాటు ఎల్.టి. (లైసెన్షియేట్ ఇన్ టీచింగ్) పూర్తి చేశారు. అదోని ఉన్నత పాఠశాలలో రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా తన వృత్తిని ప్రారంభించిన ఆయన, అక్కడే తన పినతండ్రి గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద సంస్కృతం అభ్యసించారు. సేవలో ఉన్నప్పుడే సంస్కృతంలో ఎం.ఎ. పట్టా పొందడం ఆయనలోని విద్యా తపనకు నిదర్శనం. తరువాత మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో సంస్కృత ఉపన్యాసకునిగా మూడు సంవత్సరాలు పనిచేశారు. 1933లో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు ఉపన్యాసకునిగా నియమితులై, 1963 వరకు విశ్వ విద్యాలయానికి, విద్యార్థి సమాజానికి విశిష్ట సేవలందించారు. సోమయాజి భాషా శాస్త్ర పరిశోధన భాషా అధ్యయన చరిత్రలో మైలురాయి. తెలుగు మాతృభాష అయినా, ఆయన ద్రావిడ భాషలపై విశేష ఆసక్తి కనబరిచి కన్నడంలో విద్వాన్ పట్టా పొంది, తమిళం, మలయాళ భాషలలో కూడా నిష్ణాతులయ్యారు. ఈ భాషల పరస్పర సంబంధం, మూల శబ్ద పరిణామం, ధ్వన్యనుసరణలు వంటి అంశాలను పరిశీలించి ద్రావిడ భాషల మధ్య వారధిగా నిలిచారు. 1947లో రచించిన "ఆంధ్ర భాషా వికాసము" గ్రంథం ఆయన సాహిత్య జీవితపు శిఖరాగ్ర సృష్టి. ఈ గ్రంథంలో తెలుగు భాషా చరిత్రను శాస్త్రీయంగా విశ్లేషించి, ద్రావిడ భాషల మూలాలు, తెలుగు పదాల వ్యుత్పత్తి, భాషా పరిణామ దశలను స్పష్టంగా నిర్ధారించారు. ఇది తెలుగు భాషా పరిశోధకులకు మార్గదర్శక గ్రంథంగా నిలిచింది. భాషా పరిణామాన్ని వేద సంస్కృతం నుండి ఆంధ్ర ప్రాకృతం, ఆంధ్ర అపభ్రంశం, చివరకు ఆధునిక తెలుగు దశకు ఎలా మారిందో ఆయన సవివరంగా వివరించారు. భాషాశాస్త్రంలో ఆయన కృషితో పాటు సాహిత్య రచనల లోనూ ఆయన ప్రతిభ అద్భుతంగా ప్రతిఫలించింది. కవిగా, నవలా రచయితగా, జీవిత చిత్రకర్తగా ఆయన బహుముఖ ప్రతిభ కలిగినవారు. "బసవ చరిత్ర" (1925), "వంశోద్ధారకుడు" (1927), "ధర్మ సామ్రాజ్యము" (1929), "రామచంద్రుని హంపీ యాత్ర" (1930) వంటి గ్రంథాలు ఆయన సాహిత్య



బహుముఖతకు నిదర్శనం. ముఖ్యంగా "రామచంద్రుని హంపీ యాత్ర"లో విజయనగర సామ్రాజ్య వైభవం, ఆధ్యాత్మికత, కళా సంపదను చిత్రీకరించారు. 1948లో వచ్చిన "కొత్త లాంతర్లు" ద్వారా సమాజంలోని మార్పులను సాహిత్య రూపంలో ప్రతిబింబించారు. ఆయన రచించిన "శ్రీ రాధాకృష్ణ ప్రభ" (1970) సంస్కృత పద్యకావ్య రూపంలో భారతదేశం యొక్క మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్రను ప్రస్థావిస్తూ, భారతీయ విద్యాభవనం ద్వారా ప్రచురించబడింది. ఆయన కవిత్వం క్లాసికల్ శైలీ గంభీరతను, ఆధునిక ఆలోచన స్పష్టతను కలిపినది. సంస్కృత కవిత్వంలోని లయ, తాత్త్వికత, తెలుగు పదసంపదలోని మాధుర్యం ఆయన పద్యాల్లో సమన్వితమ య్యాయి. కవిత్వం ద్వారా ఆయన జ్ఞానం, భక్తి, తాత్త్వికత, సౌందర్య భావాలను సమపాళ్లలో వ్యక్తం చేశారు. భాషను ఆయన కేవలం సంభాషణ సాధనంగా కాక, ఆత్మ జ్ఞానానికి వాహనంగా చూశారు. "భాష జీవమయమైన శక్తి ం దానిని సంరక్షించడం మన సాంస్కృతిక కర్తవ్యం" అని ఆయన ఉద్ఘాటించిన మాటలు నేటికీ ప్రాసంగికంగా నిలిచాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆయన భాషాశాస్త్ర విభాగాధి పతిగా, అనంతరం కులపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన పాలనలో విశ్వవిద్యాలయం విద్యా, సాంస్కృతిక రంగాల్లో పునరుజ్జీవం పొందింది. తెలుగు నిఘంటు నిర్మాణానికి, పరిశోధనా ప్రవృత్తుల పెంపుకు ఆయన అందించిన మార్గదర్శకత్వం విశేషం. ఆయన బోధనలో శిష్యులు పాండిత్యం మాత్రమే కాదు, ఆచరణాత్మక విజ్ఞానాన్ని కూడ సాధించేవారు. ఆయనను శిష్యులు "జ్ఞానతపస్వి"గా గౌరవించారు. తెలుగు భాషా శాస్త్రానికి చేసిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం 1975లో ఆయనకు "కళా ప్రపూర్ణ" బిరుదు ప్రదానం చేసింది. ఆయన స్మారకార్థం ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రతి సంవత్సరం "గంటి జోగి సోమయాజి స్మారకోపన్యాసం" నిర్వహించడం ఆయనకు కలిగిన గౌరవస్థాయికి ప్రతీక. 1987 జనవరి 12న ఆయన పరమపదించారు. అయితే ఆయన సృష్టించిన గ్రంథాలు, ఆయన ఆలోచనాత్మక పాఠాలు, ఆయన భాషా విశ్లేషణలు తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వత స్ఫూర్తిదాయక జ్యోతులుగా నిలిచాయి. గంటి జోగి సోమయాజి శాస్త్రం, సాహిత్యం, సంస్కృతి అనే మూడు పరిమాణాలను సమపాళ్లలో మేళవించిన అరుదైన పండితుడు. ఆయన పేరు తెలుగు భాషాభిమానులకు శాశ్వత ప్రేరణ, ఆయన కృషి తెలుగు భాషా శాస్త్రానికి అమూల్య వారసత్వం.

# ప్లాస్టిక్ రహిత సత్యసాయి పుట్టపర్తి జిల్లాగా మారుద్దాం

పుట్టపర్తి నుంచే ప్లాస్టిక్ రహిత పట్టణంగా నాంది పలుకుతాం

నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటి పచ్చధనాన్ని పెంపొందిస్తాం

కాలుష్య రహిత దీపావళి పండుగగా చేసుకుందాం

స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమంలో ప్రజలకు పిలుపునిచ్చిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి








**పుట్టపర్తి అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** ప్లాస్టిక్ రహిత జిల్లాగా సత్యసాయి పుట్టపర్తినీ తీర్చిదిద్దుదామని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి శిల్పారామంలో సోమవారం స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు ఇక్కడి నుంచే నాంది పలుకుతామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి నిర్మూలనకు ప్లాస్టిక్ నిషేధమే ప్రథమ కర్తవ్యం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్లాస్టిక్ నిషేధిత పుట్టపర్తిగా మార్చి కాలుష్యం లేని పట్టణంగా మారుద్దామని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను మాత్రమే వాడే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలని కోరారు. అలాగే ఈ దీపావళికి కాలుష్యం లేని టపాసులు వాడాలని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు వల్ల కాలుష్యం పెరిగి వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. వీటి వల్ల ప్రజలకు అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని వీటి వాడకాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల నేటి సమాజంలో క్యాన్సర్ బారినబడి ఎక్కువ మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా పూర్తిగా తగ్గించాలని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని పేర్కొన్నారు. చెట్లు నాటడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒక చెట్టు లక్ష కేజీల ఆక్సిజన్ ను ఉత్పత్తి చేస్తుందని ఉదాహరణగా ప్రజలకు వెల్లడించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి మొక్కలు పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సతీష్




కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డు కార్యక్రమంలో కదిరి మున్సిపాలిటీ, చిలుమత్తూరు పంచాయతీ కార్యాలయం తోపాటు పలువురికి అవార్డులను మరియు ప్రశంస పత్రాలను అందజేశారు

# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025 కార్యక్రమం













**-: పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు..**

**-: జిల్లా స్థాయిలో 15 క్యాటగిరీలలో 54 అవార్డులు అందజేత**

**అనంతపురము, అక్టోబర్ 06 : బహుజన వేదిక న్యూస్** అనంతపురం నగరంలోని హొటల్ అలెగ్జాండర్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు – 2025లో భాగంగా జిల్లా స్థాయి అవార్డుల సెర్మనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మాలోల, జడ్పి సిఈఓ శివశంకర్, డిపిఓ నాగరాజునాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లాకు స్వచ్ఛ జిల్లా అవార్డు – 2025 రావడం గర్వకారణం అని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని, ఇది భవిష్యత్తుకు ఎంతో ప్రోత్సాహం ఇస్తుందన్నారు. జిల్లాని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లాలని పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ఇచ్చి అందరికి ప్రోత్సాహం అందించారన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడంపాటు విసర్జించిన, పారవేసిన పదార్థాలను జాగ్రత్తగా పారవేయడం చేయాలని, స్వచ్ఛ ఆంధ్రను తీసుకురావాలని పనిచేయడం జరుగుతోందని పేర్కొన్నారు. మనందరి ఆరోగ్యం కోసం పనిచేస్తున్న వారందరికీ అవార్డులు ఇచ్చి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. దేశంలోనే జిల్లాను అగ్రగమిగా నిలపాలని, రాష్ట్ర అభివృద్ధిలో మనం అందరం పాలుపంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు – 2025లో అవార్డులు పొందిన వారందరికీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో "స్వచ్ఛ జిల్లా అవార్డు – 2025"కు అనంతపురం జిల్లా ఎంపికవడం ఎంతో గొప్పదన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీ కింద తాడిపత్రి మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు రావడం, జిల్లా స్థాయిలో వివిధ క్యాటగిరీలకు సంబంధించి మొత్తం 54 అవార్డులను అందజేయడం జరిగిందని, అవార్డులు వచ్చేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పని చేశారని, అందరి సహకారంతో అవార్డులు వచ్చాయన్నారు. పరిశుభ్రంగా ఉంటే మంచి ఆరోగ్యం లభిస్తుందని, పరిశుభ్రత ఎంతో పవిత్రమైనదన్నారు. వచ్చే ఏడాది జాతీయ స్థాయిలో అవార్డులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మాట్లాడుతూ భవిష్యత్తులోను జిల్లాకు అవార్డులు వచ్చేలా అందరూ పనిచేయాలన్నారు. పలువురు అవార్డు పొందిన వారు మాట్లాడుతూ అవార్డులు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 15 క్యాటగిరీలలో 54 అవార్డులు పొందిన స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, అయా శాఖల అధికారులు, సిబ్బందికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు అందజేశారు. చివరగా అవార్డు అందుకున్న వారితో ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి "స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు -2025" కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనగా, లైవ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు వీక్షించారు. అంతకుముందు ఎంపీ, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు అందరికి నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ బట్ట బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సమగ్ర శిక్ష ఎపిసి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు డిస్కవరి అనిల్, భానుజ, ఆయా శాఖల అవార్డు పొందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలు, మహిళా ఏఎస్సైలకు ఆత్మీయ ఘన వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్



**అనంతపురము అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** జిల్లా స్పెషల్ బ్రాంచి ఎస్సై లోకనాథ చౌదరి, ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ రాజు, అనంతపురం రూరల్ మహిళా ఏఎస్సై వరలక్ష్మిలు పదవీ విరమణ పొందారు ఈ ముగ్గురిని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్పీ ఈసందర్భంగా మాట్లాడారు. మీరు ఇంత నిబద్ధతగా సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో విధులు నిర్వర్తించారు అంటే దాని వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారన్నారు ఇతర ప్రభుత్వ శాఖల కంటే పోలీస్ శాఖలో పదవీవిరమణ అనేది ప్రత్యేకం. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమన్నారు ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని... ఏ అవసరమున్నా పోలీసుశాఖ తోడుగా ఉంటుందన్నారు శేషజీవితంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి రవిరాంనాయక్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ గాండ్ల హరినాథ్ లక్ష్మినారాయణ, సరోజ మరియు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు

## స్వతంత్ర సమరయోధుడు వడ్డే.ఓబన్న 179వ వర్ధంతి సందర్బంగా వారికి ఘన నివాళులు

బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుందాం




**ధర్మవరం అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** ధర్మవరం పట్టణంలోని సిరికల్చర్ ఆఫీస్ దగ్గర ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ తొలి స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశం నుంచి బ్రిటిష్ పాలకులను తరిమి వేయడానికి దాదాపుగా వందల సంఖ్యలో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశారుఅని బ్రిటీష్ వారిపై వీరోచితంగా పోరాడి 39 సంవత్సరాల వయసులోనే స్వతంత్రం కోసం అమరుడైన వడ్డే ఓబన్న పోరాటం యావత్తు తెలుగుజాతి గర్వించదగ్గదని స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహరెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని కొనియాడారు. బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వీర మరణం పొందిన వడే ఓబన్న జీవితం ఆదర్శనీయమని స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడు బిజెపి నాయకుడు బండ్లపల్లి రాజు తిరుపతయ్య ఆలకుంట పవన్ ఆలకుంట పోతులయ్య మంజుల రమణ మంజుల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వయాన బావ మాజీ వీఆర్వో రాజశేఖర్ రెడ్డి మృతి

తీవ్ర విషాదంలో ఉన్న కనిమిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పల్లె కుటుంబ సభ్యులు

నల్లచెరువులో అంత్యక్రియలకు మాజీ మంత్రి పల్లె కుటుంబ సభ్యులు హాజరు



**పుట్టపర్తి అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి స్వయాన బావ మాజీ వీఆర్వో రాజశేఖర్ రెడ్డి గారు ఆదివారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పల్లె కుటుంబ సభ్యులు అనంతపురం నుంచి నల్లచెరువులో జరిగే అంత్యక్రియలకు పల్లె కుటుంబ సభ్యులు సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధుర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, డిగ్రీ కళాశాలల గెజిటెడ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె చంద్రశేఖర్ రెడ్డి,రిటైర్డ్ ఆర్ ఐ ఓ పల్లె రామకృష్ణా రెడ్డి మరియు పల్లె కుటుంబ సభ్యులు,బంధువులు బ్రహ్మానందరెడ్డి, శరత్ చంద్రారెడ్డి ఆర్డిటి ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి హాజరయ్యారు. పల్లె రఘునాథ్ రెడ్డి పల్లె చంద్రశేఖర్ రెడ్డి ,పల్లె రామకృష్ణారెడ్డికి మృతుడు భార్య పద్మావతి స్వయాన చెల్లెలు.మాజీ విఆర్వో కనిమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్వయాన బావ కావడంతో పల్లె కుటుంబ సభ్యులు నల్లచెరువు లో నివాసం ఉన్న బావ రాజశేఖర్ రెడ్డి అంత్యక్రియలకు విచ్చేశారు. ముందుగా మృతి చెందిన రాజశేఖర్ రెడ్డి భౌతికాయానికి పల్లె కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. వీఆర్వో రాజశేఖర్ రెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కనిమిరెడ్డి కుటుంబ సభ్యులు పద్మావతి, ప్రకాష్ రెడ్డి కుమార్తె హైమావతి,అల్లుడు బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు ,సర్పంచులు ,మాజీ ప్రజా ప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పల్లె అభిమానులు,బంధువులు ,మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి



**అనంతపురము అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణలో భాగంగా జిల్లాలో అంకిత భావంతో పనిచేస్తున్న ప్రభుత్వ శాఖలకు మరియు వివిధ విభాగాలకు సంబంధించి ఎన్నిక చేసిన వారికి జిల్లా స్థాయి అవార్డు వైద్య ఆరోగ్య శాఖ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం పట్టణం లో ని అలెగ్జెండర్ హెూటల్ నందు సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి జిల్లా జాయింట్ మరియు ఇంచార్జ్ కలెక్టర్ శ్రీ శివనారాయణ శర్మ గారు మరియు ముఖ్య అతిథి అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారి చేతుల మీదగా అవార్డు అందుకోవడం జరిగింది. అలాగే అనంతపురం లోని హమాలీ కాలని పట్టణ ఆరోగ్య కేంద్రం కు కూడా ఉత్తమ అవార్డు దక్కింది ఈ రెండు అవార్డులు ను డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయం పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, డాక్టర్ సురేంద్ర రెడ్డి, హమాలీ కాలనీ వైద్య అధికారి డాక్టర్ సారిక, డెమో నాగరాజు, ఉప డెమో త్యాగరాజు ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ వెంకటేష్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా పలు వురు వైద్య శాఖ వైద్యులు, అధికారులు ,సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

## గురుకుల పాఠశాలలో నాణ్యతలేని పాలను సప్లై చేస్తున్న వెండర్ పై చర్యలు తీసుకోవాలని

**ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్**

**జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు**



**పుట్టపర్తి అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** సత్యసాయి జిల్లా కలెక్టర్ ని కలిసి అంబేద్కర్ గురుకుల పాఠశాలలు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో. ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మరియు కేజీబీవీ స్కూళ్లకు పాలను సప్లై చేయడానికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మిల్క్ డైరీ వారు నాలుగు నెలలు కింద శ్రీ సత్య సాయి జిల్లాలో కలెక్టర్ ఆఫీస్ నందు టెండర్ దక్కించుకోవడం అయినది ఈ డైరీ హిందూపురం ఆర్టీసీ కాలనీ నందు ఉన్నది ఈ డైరీ వారు నాణ్యతలేని పాలను సప్లై చేయడం వలన గురుకుల స్కూళ్లలో చదివే పిల్లలు అనారోగ్యానికి గురి కావడం జరిగిందని షెడ్యూల్లో కనపరిచన విధంగా ఐ ఎస్ ఐ గుర్తింపు కలిగి ప్రభుత్వ గుర్తింపు కలిగిన డైరీ ద్వారానే నాణ్యత కలిగిన ఫుల్ క్రీం మిల్క్ పాలు సప్లై చేయాల్సి ఉన్నదని ఈ వెండర్ గుర్తింపు లేని డైరీ ద్వారా పాలను సప్లై చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు ఈ వెండర్ పైన పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపించి ఫర్మ్ గుర్తింపుని రద్దు పరచి శాస్వితంగా బ్లాక్లిస్టులో పెట్టాలి అలాగే వెండర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు. ఆర్టిఐ కార్యకర్త కురుగుంట గోవిందు మాల మహానాడు నాయకులు గడ్డం శ్రీనివాసులు పాల్గొన్నారు

## అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, విద్యార్థులు, పాదచారులు**





**బద్వేలు అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో మైదుకూరు రోడ్ లోని భాష్యం స్కూల్ కు వెళ్లే దారి కి ప్రభుత్వం రోడ్డు మంజూరు చేసింది. రోడ్డు కాంట్రాక్టర్ రోడ్డును అసంపూర్తిగా లెవెల్ చేసి మధ్యలోనే వదిలేయడం వల్ల వర్షం పడితే బురదమయం అయ్యి వాహనదారులు, ఆ వీధి ప్రజలు మరియు స్కూలుకు వెళ్లే విద్యార్థులు చాలా తీవ్రమైనటువంటి ఇబ్బందులు అనుభవిస్తున్నారు, కొంతమంది బైకుల్లో వచ్చే వాళ్ళు కింద పడి న సంఘటనలు కూడా జరిగినవి ఈ సమస్యను ప్రభుత్వ అధికారులు పరిష్కరించవలసినదిగా ఆ వీధి వీధి ప్రజలు కోరుతున్నారు

# రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రన్న ధ్యేయం













**కూటమి ప్రభుత్వం లో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా**

**ప్రతి ఇంటిపై సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుతో విద్యుత్ ఆదా**

**వెంగలమ్మచెరువు లో రూ.4కోట్లతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు గ్రామంలో సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎకరా స్థలంలో రూ.4 కోట్ల వ్యయంతో 33 / 11 నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా అందిస్తామని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా రైతుల సంక్షేమం కోసం అనేక విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యుత్తును ఆదా చేయాలని దీనివల్ల రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటిపై న సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తోందని తెలిపారు గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం ఒక విద్యుత్ బల్బ్ కూడా వేయలేకపోయారని వైసీపీ పార్టీని విమర్శించారు. మన భవిష్యత్తు తరాలకు సూర్య ఘర్ ఎంతో ప్రయోజనం ఉంటుందని దీనివల్ల ఇంధనం ఆదా అవుతుందని పేర్కొన్నారు. సోలార్ రాకతో 2027 నాటికి 50% కాలుష్య రహిత ప్రాంతాలుగా 2047 నాటికి కాలుష్య రహిత భారత్ గా వర్ధిల్లుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిపై సూర్య ఘర్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ రాయితీ సౌకర్యం కల్పిస్తుందని ఇందుకు బ్యాంకు రుణం కూడా అందజేస్తారని ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తామని పేర్కొన్నారు. వెంగళమ్మ చెరువు గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో ఇక్కడ విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సుమారు 5000 కనెక్షన్లు , రెండువేల రైతుల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయనీ తెలిపారు. ఈ లోవోల్టేజి సమస్యను పరిష్కరించడానికి ఈ నూతన సబ్ స్టేషన్ మంజూరు చేశామని తెలిపారు. ట్రాన్స్ కో ఎస్ ఈ సంపత్ కుమార్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వంలో విద్యుత్ శాఖ అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. వెంగళమ్మ చెరువులో నూతన సబ్ స్టేషన్ నిర్మాణాన్ని 40 రోజుల్లో పూర్తిచేసి రైతులకు సేవలు అందిస్తామని తెలిపారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని వాటికి అనుగుణంగా విద్యుత్ శాఖ అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి పైన ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఆర్డిటి సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. సూర్య ఘర్ ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకుంటే వారికి బ్యాంకు రుణంతోపాటు నెల ఈఎంఐ సౌకర్యం కూడా కల్పిస్తామని అందుకు విద్యుత్ శాఖ అధికారులు సహాయ సహకారాలు అందిస్తారనీ తెలిపారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ వల్ల రైతులకు వ్యవసాయ ట్రాక్టర్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ శివరాం డి ఈ కన్స్ట్రక్షన్ శ్రీధర్, ఈఓఆర్డి ఇందిరా ఏవో శ్రీవాణి,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు విజయ కుమార్ ,శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ ఆదినారాయణ రెడ్డి ,బొమ్మయ్య కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి



**చిత్రపటానికి నివాళులు అర్పించిన వడ్డెర సంఘం నాయకులు**

**బద్వేలు, అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** బద్వేల్ పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం బద్వేల్ పట్టణం లో వడ్డెర కాలనీ నందు వడ్డే ఓబన్న గ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరగ దింట్ల. రమణయ్య మరియు జిల్లా నాయకులు తురక. సునీల్ లు మాట్లాడుతూ వడ్డే ఓబన్న కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో మారుమూల గ్రామంలో సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు 1807 జనవరి 11 న జన్మించిన ఓబన్న గ్రామము లోనే పిల్లలందరికంటే సురుకైన వ్యక్తిగా విలంబు కరసాన వంటి వాటిలలో భిన్నత్వాన్ని సూపే శక్తి సామర్థ్యాలను కలిగిన వ్యక్తిగా నారసింహారెడ్డి తండ్రి వడ్డే ఓబన్న లో చూసి సుబ్బన్నకు నీ కుమారుడు ఓబన్న, కుమారుడు నరసింహారెడ్డి తో కలిసి విద్య నేర్చుకుంటాడని చెప్పగా ఓబన్నను చిన్నతనంలోనే నరసింహారెడ్డి ఇంటిలో వదిలి పెట్టగా ఓబన్న అన్ని విద్యలను అప్పటి సైన్యాధిపతి దగ్గర నేర్చుకున్నారని తరువాత రేనాటి సంస్థానమునకు నరసింహారెడ్డిను సామంత రాజుగా నియమించారు. ఓబన్న , వారికి వ్యక్తిగత అంగరక్షుడుగాను ఆ సంస్థానమునకు సైన్యాధిపతిగా ఉంటూ ఉండినాడు. రేనాటి ప్రాంతంలో రైతులకు పంటలు పండకపోయినా బ్రిటిష్ వారికి పంట పొన్నును కట్టాల్సిందేనని బ్రిటిష్ వారు సాగించిన దుర్మార్గాలను రైతులు, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు ,కార్మికులు అందరూ వ్యతిరేకించారు. ఆ సందర్భంగా బ్రిటిష్ వారికి రేనాటి ప్రాంతం ప్రజలకు మధ్య భీంకర పోరు జరుగుతున్నది రేనాటి ప్రాంత సంస్థానం సామంత రాజు అయిన నరసింహారెడ్డి సైన్యాధిపతి వడ్డే ఓబన్న బ్రిటిష్ వారికి మరియు బ్రిటిష్ వారి ఆగడాలను అరికట్టాలని స్వేచ్ఛ కావాలని స్వాతంత్రం రావాలని ఇంగ్లీష్ వారి చేతులలో బందీలుగా బతకలేమని కోట్లాది మంది దేశభక్తులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలను ఉద్యమాలను సాగిస్తూ ఉండినారు, అందులో భాగంగా నోర్త్ రాయలసీమ ప్రాంతంలో గిద్దలూరు పేరసోమల మధ్య గల జగన్నాథ కొండపై జరిగిన యుద్ధంలో బ్రిటిష్ వారితో పోరాడిన మొదటి తరం స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా రేనాటి ప్రాంతంలో వేగు చుక్కలా నిప్పు రవ్వలా ఒక మహా ఉద్యమాన్నికి కీలక పాత్ర పోషించి 1846 అక్టోబర్ 06 న బ్రిటిష్ సైన్యం జరిపిన కాల్పులలో వీరమరణం పొందిన స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడాడు. వడ్డే ఓబన్న లాంటి వారి స్ఫూర్తిని ఎందరో మహానుభావులు అందిపుచ్చుకొని స్వాతంత్ర ఉద్యమంను నడిపినారు ఆ తర్వాత కాలంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ ,భగత్ సింగ్ గురుదేవ్ లాంటివారు లక్షలాదిమంది మేధావులు, యువకులు, మహిళలు ఆ ఉద్యమానికి సారధులై ముందుకు నడిచారు కోట్లాదిమంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. ఆ ఉద్యమంలో లక్షల్లో అమరులై వీర మరణం పొందినారు. వారందరి త్యాగ ఫలితమే ఆరోజు భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం జన సేన బిజెపి కూటమి ప్రభుత్వం కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని వడ్డెర వృత్తిదారుల కు గ్రానైట్ పారులపై ,కంకర కోరీలపై ,గ్రావిల క్వారీల పై ,ఇసుక మరియు మైనింగ్ లాంటి క్వారీల అన్నింటిలో వడ్డెర వృత్తిదారుల కు పూర్తి హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ను వెంటనే చేపట్టి వడ్డెరలు ఎంతమంది ఉన్నారో తేల్చి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వాలు నిధులు కేటాయించి ఆ నిధులను వడ్డెర్ల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర కార్పొరేషన్ కు 1500 కోట్లు బడ్జెట్లో కేకయించాలని ఆ నిధులను వడ్డెర్ల అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చింది గాని ప్రజలందరకి ఆ ఫలితాలు అందడం లేదని పెట్టుబడిదారులు, సామ్రాజవాదులు, కార్పొరేటర్లు, బడా భూస్వాములకే స్వాతంత్రం వచ్చింది అని భావించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరికి కూడు, గుడ్డ ,గూడు అవసరమని ప్రజల అవసరాలను కేంద్ర , రాష్ట్రాలను పాలించే పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలలో ఏదో ఒక రోజు కచ్చితంగా తిరుగుబాటు వస్తుందని జోష్యం చెప్పారు. వడ్డెర వృత్తిదారులు ఇంకా అనేక చేతి వృత్తి దారులు ప్రభుత్వ సహకారం కోసం ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల అవసరాలను గుర్తించి వారి సంక్షేమాన్ని పట్టించుకోని ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రోజురోజుకు చేతివృత్తులు కునారెళుతున్నాయని ఆ వృత్తుల్లో కొనసాగే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారాన్ని అందించాలని వారి సంక్షేమంను పట్టించుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రతి వృత్తిదారునికి 50 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు గంప.నారాయణమ్మ వెంకటసుబ్బమ్మ నాగమణి నర్సమ్మ బత్తల బాలయ్య ఇండ్ల వెంకటేశు వెంకటసుబ్బయ్య వెంకటరమణ పెంచలయ్య వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

## గోవింద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నాగార్జున రెడ్డి



**బద్వేలు, అక్టోబర్ 06: బహుజన వేదిక న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి "సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్" మెంబర్"గా నియమితులైన సందర్భంగా పోరుమామిళ్ల వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మాజీ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి మరియు వైయస్సార్ కడప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సింగమాల వెంకటేశ్వర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ ని పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించారు. వారితో పాటు జిల్లా మాజీ సింగల్ విండో చైర్మన్ వెంగల్ రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వెంకటయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# రిజర్వేషన్లు మారే చాన్స్

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కోర్టులో బ్రేక్ పడే అవకాశం**

**8వ తేదీన కోర్టు తీర్పు..**

**అనుమతించని పక్షంలో పాత రిజర్వేషన్లే కొనసాగింపు**

**ఆశావాహుల్లో సర్వత్రా ఉత్కంఠ**




**మంచిర్యాల :** స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇటీవల ఖరారైన రిజర్వేషన్లు మారనున్నాయా.. అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో 42 శాతం బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం.. దీన్ని సవాల్ చేస్తూ పలువురు కోర్టును ఆశ్రయించడంపై ఉత్కంఠ నెలకొన్నది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీ చేసిన తీర్మానం గవర్నర్ దగ్గరే పెండింగ్‌లో ఉండగా, ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు ప్రభుత్వమే జీవో ఇవ్వాల్సిన అవసరం ఏమిటని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికలకు పది రోజులు ఆగాలని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో రిజర్వేషన్ల అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. కోర్టు విచారణ అనంతరం ఎన్నికలపై ప్రభుత్వం ముందుకెళ్తుందని అంతా భావించారు. కానీ, కోర్టులో కేసు ఉండగానే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు విడుతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడుతల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో 8న కోర్టు ఏం తీర్పు ఇస్తుంది.. మొన్న చేసిన రిజర్వేషన్లు ఉంటాయా మారుతాయా. అన్న ఆందోళన నెలకొన్నది.

**69 శాతానికి చేరనున్న రిజర్వేషన్లు..**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్ర స్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోతో.. ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే ఉన్న 27 శాతం కలిపితే రిజర్వేషన్లు 69 శాతం దాటిపోతున్నాయి. రా జ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. 2018లో అప్పుడున్న బీఆర్ఎస్ సర్కారు బీసీల రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతో పాత రిజర్వేషన్లను అనుసరించే ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో పెంచిన రిజర్వేషన్లకు కోర్టు బ్రేకులు వేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కోర్టు తీర్పును మరో తేదీకి వాయిదా వేస్తే తుది తీర్పు వచ్చే దాకా ప్రభుత్వం ఎదురుచూడక తప్పదు. ఒకవేళ కోర్టులో కేసు పెండింగ్ ఉండగానే ఎన్నికలకు వెళ్తే.. ఆ ఎన్నికలను సైతం కోర్టు రద్దు చేయొచ్చు. అంత దూరం తీసుకురావడం కంటే తుది తీర్పు వెలువడే వరకూ వేచి చూడడం మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రిజర్వేషన్ల పెంపు సాంకేతికంగా సాధ్యం కాదని నిపుణులు సైతం చెబుతున్నారు. దీంతో ఇటీవల ఖరా రైన రిజర్వేషన్లు మారడం తప్పనిసరిగా కనిపిస్తున్నది. అదే జరిగితే అనుకూలంగా రిజర్వేషన్లు వచ్చాయంటూ సంబురప డుతున్న ఆశావహుల ఆశలు అడియాసలు కానున్నాయి.

**వేడెక్కిన రాజకీయాలు.. ఆచీతూచి అడుగులు..**

రిజర్వేషన్ల ఖరారు.. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ నేపథ్యంలో గ్రామాలు, మండల స్థాయిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కొత్తగా ఖరారైన రిజర్వేషన్లను అనుసరించి ఆశావాహులు చాలా మంది అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి తామే అభ్యర్థులమనే ప్రచారం చేసుకుంటున్నారు. సర్పంచ్ ఎవరు, ఎంపీటీసీ ఎవరు, జడ్పీటీసీ ఎవరు అంటూ జనాల్లో చర్చ మొదలైంది. ఎవరెవరు బరిలో ఉంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశాలున్నాయి. అన్న అంశాలపై జోరుగా చర్చ నడుస్తున్నది. రిజర్వేషన్లు ఖరారవడంతో ప్రతి స్థానానికి ఒక్కో పార్టీ నుంచి నలుగురైదుగురి పేర్లు వినిపిస్తున్నాయి. ఎవరికి వారు పార్టీల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఎవరి పంథాలో వారు రాజకీయం మొదలుపెట్టారు. సద్దుల బతుకమ్మ.. దసరా పండుగల్లో రాజకీయ ఉనికి చాటుకునే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. కాగా, ఈ రిజర్వేషన్లు ఉంటాయా.. ఉండవా అన్న దానిపై స్పష్టత లేకపోవడం ఆశావాహులకు ఇబ్బందిగా మారింది. ఓ వైపు తాము బరిలో ఉంటామనే సంకేతాలు ఇస్తూనే.. ఖర్చుల విషయంలో చాలా మంది ఆచీతూచి అడుగులు వేస్తున్నారు. దీంతో ఈ నెల 8వ తేదీన కోర్టు ఏం చెబుతుంది అన్నది కీలకంగా మారింది. కోర్టు బీసీ రిజర్వేషన్లపై అనుకూలంగా స్పందించాలని కొందరు, పాత రిజర్వేషన్లకే కొనసాగించేలా తీర్పు ఇవ్వాలని మరికొందరు కోరుకుంటున్నారు. దీంతో కోర్టు ఏం చెబుతుందో అన్న ఆసక్తి ఆశావాహుల్లో ఎక్కువైపోయింది.

**ఆ గ్రామాల్లో మార్పు అనివార్యం..**

రిజర్వేషన్ల కేటాయింపు ఎలా ఉంటుందన్నది పక్కనపెడితే ఉమ్మడి జిల్లాలో వేమనపల్లి, నెన్నెల, దస్తురాబాద్, ఖనాపూర్, తాంసి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో ప్రస్తుతం కేటాయించిన రిజర్వేషన్లు గందరగోళంగా మారాయి. అసలు ఎస్సీ జనాభా లేని గ్రామాల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించడం, బీసీలే లేని గ్రామాల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై ఆయా గ్రామాల వాసులు నిరసనలు, ఆందోళనలకు చేపట్టారు. తమ గ్రామాలకు కేటాయించిన రిజర్వేషన్లు మార్చాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఆయా గ్రామాల్లో రిజర్వేషన్లు మార్చక తప్పనిపరిస్థితి నెలకొంది. కోర్టు తీర్పు అనంతరం చోటుచేసుకునే పరిణామాలకు అనుకూలంగా ఆయా గ్రామాల్లో రిజర్వేషన్లను మార్చడం అనివార్యం కానున్నది. మొత్తం రిజర్వేషన్లు మార్చాల్సి వస్తే అప్పుడైనా తమ గ్రామాలకు న్యాయం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అబద్ధాలకు మెసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ

**అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచింంచింది కాంగ్రెస్ ప్రభుత్వం.**

**కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును ప్రతి గడపకు తీసుకువేళ్తాం.**

**కాంగ్రెస్ మెసాలను ప్రజలకు వివరిస్తాం.**

**కాంగ్రెస్ మెసపూరిత పాలనకు విసిగిపోయునా ప్రజలు కేసీఆర్ పాలనను కోరుతున్నారు**


**మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్.**



**గోదావరిఖని :** అబద్దాలకు మె?సాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచింంచింది రేవంత్ సర్కారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. అదివారం స్దానిక తిలక్ డౌన్ విజయమ్మ నిలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదని దినిపై స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడ అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపు చ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయున ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన ను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మె?సం చేసిన కాంగ్రెస్ పార్టీ కి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అనంతరం డివిజన్ లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులను అందించారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు చెలకలపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ ఇంజపురి నవీన్ కుమార్ మేతుకు దేవరాజ్ నారాయణదాసు మారుతి నీరటి శ్రీనివాస్ మేడి సదానందం దొమ్మేటి వాసు సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకటేష్ ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ సారయ్య నాయక్ కోర్రీ ఓదేలు ముద్దసాని సంధ్యా రెడ్డి చింటూ కనకలక్ష్మి గుర్రం పద్మ రామరాజుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్బంగా క్రికెట్ టోర్నమెంట్.

**వనపర్తి :** సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన వాఔఖీ బర్త్ డే కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలు రమేష్ టీం.వనపర్తి జిల్లా కేంద్రంలో 20వ వార్డు గాంధీనగర్ లో వనపర్తి అభివృద్ధి ప్రధాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేసిన వనపర్తి ఃఖీూ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి.వనపర్తి నీ అభివృద్ధి పథంలో నడిపించిన శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్ని చెరువులను ట్యాంక్ బండ్లుగా, ఏఔఇ యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, ఫిషరీస్, రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ, ఏదుల రిజర్వాయిర్, సాగునీరు కు కృషి చేశారు అని యువకులు అందరు గత మూడు రోజులుగా నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి నీ గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా వాఔఖీ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని మంచిగా రాణించిన టీం సభ్యులను అభినందనలు తెలిపిన సునీల్ వాల్మీకి రాబోయే రోజుల్లో ఆట మీద ఇంకా మంచి నైపుణ్యం సాధించి జిల్లా స్థాయి లో రాణించాలి అని యువకులను ప్రోత్సహించడం జరిగింది.విన్నర్స్ టీ రమేష్ (ఇ), గంగాధర్ (లఇ), శివానందు, వంశీ, అశోక్, హర్ష, పవన్, బన్నీ, చంటి, రామ్ చరణ్, ఒమేష్.రన్నెర్స్ టీం వేణు, రాజేష్, పరమేష్, శివ, గణేష్, రామ్ ప్రసాద్, రమేష్, బబ్లు, రెహ్మాత్, శివ రిదు, మధు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా టోర్నమెంట్ పాల్గొన్న సునీల్ వాల్మీకి యూత్ సభ్యులు బాలరాజు, అరుణ్, నాగరాజు, రాజు, నిర్వాహకుల బృందం



కుమార్, జనార్ధన్, ఇబ్రహీం, మహేష్, నరేందర్, ఆఫ్టబ్, శివ, మాట మహేష్, సాయి సాగర్, మహేష్ డే, వెంకటేష్ పాల్గొన్నారు

## ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ :** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠ శాలలోని ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం లో జిల్లా ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలబాలికల బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీలలో పారమిత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న ఎమ్. తనుశ్రీ 54-57 కిలోల విభాగంలో పదవ తరగతి చదువుతున్న పి.సిమ్రిత రెడ్డి 75-80 కిలోల విభాగంలో, జి. సాకేత్ రెడ్డి 75-80 కిలోల విభాగంలో బంగారు పథకాలను గెలుపొంది రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనారు. రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా బాక్సింగ్ సమాఖ్య వారి ఆధ్వర్యంలో హన్మకొండ పట్టణంలోని జె.ఎన్ స్టేడియంలోని బాక్సింగ్ హాల్ లో అక్టోబర్ 10.11.12 తేదీలలో నిర్వ హించనున్న 69వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు . ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్ , హనుమంతరావు. ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ ను అభినందించారు.

## దళిత, బిసి, ముస్లిం సమస్యల పరిష్కారం కోసం ఎంఐఎంను గెలిపించాలి

**ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి యాసర్ అర్ఫాత్**

**పెద్దపల్లి :** రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీలను కలుపుకొని పోటీ చేయబోతుం దని ఎంఐఎం పార్టీ ఆదరించి ఎక్కువ సంఖ్యలో అభ్యర్థుల ను గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ యాసర్ అర్ఫాత్ అన్నారు. సోమవారం ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లిలో పట్టణంలో మహమ్మద్ బేగ్ నివాసంలో పెద్దపల్లి జిల్లా స్థాయి పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసర్ అర్సాత్, జిహెచ్ఎంసి రియాసత్ నగర్ కార్పొరేటర్ మిర్జా సలీం బేగ్ లు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో దళిత, బిసి, ముస్లిం వార్డులు అభివృద్ధి జరగాలం టే, దళిత, ముస్లింల సమస్య లు పరిష్కారం కావాలంటే ఎంఐఎం పార్టీ అభ్యర్థులను అత్యధికంగా పంచాయితీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిప ల్ కౌన్సిల్ కు గెలిపించి పంపిస్తేనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. పెద్దపల్లిలో దళిత బిసి ముస్లిం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, వీటి పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీనీ ఆదరించి గెలిపిస్తే, చొరవ తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా మొగల్పురా ప్రాంతంలో ఎంఐఎం పార్టీ పట్టణ శాఖ కార్యాలయాన్ని కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ సుబహన్, ఎంఐఎం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ అడ్వకేట్ నాయకులు ఉమేర్, కలీం, శోభి బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## బాకీ కార్డుతో ప్రభుత్వరంగు బట్టబయలు చేయండి

**కె.సి.ఆర్‌ది సంక్షేమ పాలన.కాంగ్రెస్ పార్టీది విధ్వంస పాలన.**

**వనపర్తి :** పెద్దమందడి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశములో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 10ఏండ్ల ప్రజా సంక్షేమ పాలన 2ఏండ్ల విధ్వంస పాలన చూసి ప్రజలు విసిగిపోయారని అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పథకాలు అమలు చేయకుండా ప్రజలను హరిగోస పెడుతున్నాడని కె.సి.ఆర్ చేసిన అభివృద్ధి మనం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి మాత్రమే నేడు కనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాగితాలకు పరిమితం అయ్యిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను విస్తృతంగా ప్రచారం చేసి మన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో నాయకులు జగదీశ్వర్ రెడ్డి,రఘుపతి రెడ్డి, విజయ్ కుమార్ వేణు యాదవ్,నాగేంద్రం యాదవ్,సేనాపతి తదితరులు పాల్గొన్నారు

## పట్టపగలే వృద్ధురాలిని బురిడీ కొట్టించిన దొంగలు

**వెలిజర్లలో ఘటన**

**వెంటనే గాలింపు చేపట్టిన స్థానికులు**

**ఇద్దరు దొంగలను దొరికించుకుని దేహశుద్ధి**

**షాద్ నగర్ పోలీసులకు అప్పగింత**

**హైదరాబాద్ :** పట్టపగలే ఓ గ్రామంలో వృద్ధ మహిళలను నమ్మించి బంగారు ఆభరణాలను తళ తళ మెరిసేలా చేస్తామని చెప్పి ఆ తర్వాత బంగారు నగను కాజేసిన ఇద్దరు దొంగలను గ్రామస్తులు అత్యంత చాకచక్యంగా పట్టుకొని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.వెలిజెర్ల గ్రామానికి చెందిన వృద్ధ మహిళ బ్యాగరి చిన్నమ్మ ఇంటి వద్దకు ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చారు.బంగారు నగలను మెరిసేలా కడిగి ఇస్తామని చెప్పడంతో సదరు వృద్ధురాలు వారి నమ్మి వెండి కడియాలు ఇచ్చింది. వాటిని బాగా శుభ్రం చేసి మెరిసేలా చేశారు. ఆ తరువాత మెడలో ఉన్న తులంన్నర బంగారు గుండ్ల హారం కూడా మెరిసేలా చేస్తామని చెప్పడంతో వృద్ధురాలు చెన్నమ్మ నమ్మింది. అంతలోని ఇంట్లో స్టవ్ పై నీళ్ళు పోసి పసుపు వేసి అందులో నగలు వేసినట్లు నటించారు. తెల్లగా అయిందని వాటిని టిఫిన్ బాక్స్ లో పెట్టామని వృద్ధురాలికి చెప్పారు. అంతలోనే వృద్ధురాలికి మైకం వచ్చేలా చేశారు. మహిళ మత్తు నుండి కోలుకొని ఆ తరువాత స్థానికులకు తన నగ గురించి చెప్పడంతో గ్రామస్తులు అప్పటికప్పుడు అప్రమత్తమై కొత్తవారు గ్రామాల్లోకి ఎవరు వచ్చారు అని వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో టీ పాయింట్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తరసపడ్డారు వారి వద్ద తెల్లని కొన్ని పౌడర్లు ఇతర వస్తువులు కనిపించాయి. గ్రామస్తులు అనుమానంతో వారిని గ్రామపంచాయతీ వద్దకు తీసుకువచ్చి నిర్బంధించారు. ఆ తర్వాత దే శుద్ధి చేయడంతో దొంగలు ఒప్పుకొని నగ తామే కాజేసినట్లు ఒప్పుకున్నారు. నగలు తీసుకెళ్లి ఓ ప్రాంతంలో దాచి పెట్టారు. చివరకు ఆ బంగారు వస్తువులు చేజెక్కించుకున్న గ్రామస్తులు వెంటనే షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలను చిత్తశుద్ధి చేసి పోలీసులకు అప్పచెప్పారు. ఈ సంఘటనతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానికులు అప్రమత్తమై వెంటనే దొంగలను పట్టుకున్న తీరు పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం పోలీసులు స్థానికంగా విచారణ జరుపుతున్నారు. దొరికిన ఇద్దరు దొంగల వద్ద యువ తెల్లని పౌడర్లు ఇతర వస్తువులు కనిపించాయి వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## పోలీసు కమిషనర్‌కు ఘనంగా వీడ్కోలు

**సిద్దిపేట :** బదిలీపై వెళుతున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది గజమాలతో మరియు మెమొంటో శాలువతో పోలీస్ కమిషనర్ ను ఘనంగా సన్మానించారు. అధికారులు సిబ్బంది కమిషనర్ తో పని చేసిన 21 నెలల్లో వారి యొక్క అనుభూతిని ఆనందాన్ని వ్యక్తపరిచి పూలు చల్లుతూ వారి యొక్క అభిమానాన్ని తెలియపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ బి అనురాధ మాట్లాడుతూ. సిద్దిపేటలో పనిచేయడం ఒక గొప్ప అనుభూతి అని ఎప్పుడు కూడా మరువనని అన్నారు. అధికారులు సిబ్బంది సమిష్టిగా పనిచేసే ఎలాంటి సమస్యలు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. 21 నెలల పాటు తనతో సమన్వయంతో సమిష్టిగా ఒక టీమ్ వర్క్ గా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించారు.



# బ్లాక్ డ్రెస్సులో జాన్వీ కపూర్ గ్లామర్ షో

ముంబై: జాన్వీ కపూర్ తన ఫ్యాషన్ లుక్స్‌తో స్టన్ చేస్తోంది. జాన్ గల్లియానో బ్లాక్ కలర్ డ్రెస్సులో జిగేల్మంది ఆ బ్యూటీ. 1986 ఫాలన్ ఏంజిల్స్ కలెక్షన్‌కు చెందిన డ్రెస్సింగ్‌ను జాన్వీ ధరించింది. ఫ్రాన్స్ ఉద్యమ కాలంతో 1986 కలెక్షన్‌కు లింకు ఉన్నది. ప్రాచీన గ్రీకు, రోమన్స్‌కు చెందిన సాధారణ స్టయిల్‌లో డ్రెస్సు ఉంటుంది. గల్లియానో డిజైన్‌లో చాలా లైటర్ ఫ్యాబ్రిక్స్ ఉంటాయి. బ్లాక్ చార్‌కోల్ షేడ్‌లో ఉన్న సీజర్ ప్లీట్ డ్రెస్సును జాన్వీ వేసుకున్నది. ఆ ఔట్‌ఫిట్‌కు స్కాలోప్ నెక్‌లైన్ ఉంది. లాంగ్ స్లీవ్స్, కర్వ్ పౌచ్ ప్యాకెట్లు కూడా ఉన్నాయి. ఇక షర్ట్‌కు కూడా క్రాసోవర్ సీజర్ కట్టింగ్‌తో డిజైన్ ఉంది. రియా కపూర్ ఈ డ్రెస్సును స్టయిల్ చేసింది. ఈ ఔట్‌ఫిట్‌కు తగినట్లు హై హీల్స్ వేసుకుంది జాన్వీ. క్లచ్ అండ్ డార్క్ సన్‌గ్లాసెస్ కూడా పెట్టుకుంది ఆ క్యూటీ.



# మాస్ ఇమేజ్ కోసం ట్రై చేస్తున్న నాగ శౌర్య

## టీజర్‌తో పెరిగిన అంచనాలు

టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. టీజర్ నిడివి తక్కువగా ఉన్నా అందులో చూపించిన విజువల్స్, డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. "బ్యాడ్ బాయ్ అనుకుంటే.. స్మార్ట్ బాయ్ లా ఉన్నావ్!" అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో నాగశౌర్య ఎనర్జిటిక్ మాస్ అవతారాన్ని ప్రదర్శించాడు. ఇప్పటి వరకు నాగశౌర్య చేసిన సాఫ్ట్ బాయ్ ఇమేజ్‌కు భిన్నంగా, ఈసారి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నాడు. టీజర్‌లో సాయి కుమార్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో, పూర్ణ సీరియస్ లుక్‌తో కనిపిస్తూ కథకు బలమైన బేక్‌డ్రాప్ ఉందని సూచిస్తున్నారు. ఈ మూవీ యాక్షన్, ఎమోషన్ మిక్స్‌తో వినోదాత్మకంగా ఉండబోతోందని టీజర్ చెప్పకనే చెబుతోంది.ప్రముఖ సంగీత దర్శకుడు హారీష్ జైరాజ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్స్ టీజర్ టోన్‌ను మరింత షార్ప్‌గా మలిచాయి. ఈ చిత్రానికి రామ్ దేసిన దర్శకత్వం వహిస్తున్నారు. విధి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాణం జరుపుతున్న ఈ చిత్రం, ఆ బ్యానర్ నుంచి వస్తున్న తొలి సినిమా కావడం విశేషం. నాగశౌర్య ఈ సినిమా ద్వారా తన కెరీర్‌లో మరో మాస్ హిట్‌ను నమోదు చేయనున్నాడా? అనే విషయంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. టీజర్ చూస్తే మాత్రం మంచి మాస్, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సినిమా అనిపిస్తోంది. 'బ్యాడ్ బాయ్ కార్తీక్' త్వరలో విడుదల కానుంది. మరి సినిమా ఎంత వరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్ ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ గా రూపొందిన ఈ చిత్రానికి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# నాలుగేళ్ల తర్వాత ఫీల్డ్‌లోకి దిగుతున్న రోషన్

టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం డైరెక్ట్ చేస్తున్న మూవీ 'ఛాంపియన్' సుమారు నాలుగేళ్ల తర్వాత రోషన్ మళ్లీ వెండితెరపైకి రానున్నాడు. ఈ క్రమంలో ఛాంపియన్ విడుదల పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నాయి. స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ సినిమాపై రోషన్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. సుమారు 50కి పైగా కథలను రిజెక్ట్ చేసి ఫైనల్‌గా ఈ స్టోరీని ఆయన ఎంపిక చేసుకున్నాడు. ఆపై ఈ చిత్రాన్ని స్వప్న దత్ నిర్మిస్తుండంతో అంచనాలు బాగానే ఉన్నాయి. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కిన ఛాంపియన్ సినిమాను క్రిస్టమస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ?ప్రకటించారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ నెటిజన్లను కూడా మెప్పించింది. ఇందులో రోషన్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ కోసం రోషన్ మేకోవర్ చాలా కొత్తగా ఉండటంతో ఈసారి భారీ హిట్ కొడతాడని నెటిజన్లు కూడా అభిప్రాయం చెందుతున్నారు.



# 'కానిస్టేబుల్' సెన్సార్ పూర్తి.. స్పెషల్ సాంగ్ రిలీజ్



వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించారు. అక్టోబరు 10న సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే సెన్సార్ పూర్తయింది. సర్టిఫికెట్ వచ్చింది. ఈ చిత్రం తన కెరీర్‌కు మరో మలుపు అవుతుందని హీరో వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ.. సెన్సార్ పూర్తి కావడం, ట్రైలర్ కి వస్తున్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఇందులోని ఓ మంచి ఐటమ్ సాంగ్‌ని దసరా సందర్భంగా విడుదల చేశాం. దానికి కూడా మంచి స్పందన రావడం ఆనందంగా ఉంది అని అన్నారు.

# 'కాంతార' దెబ్బతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించిన బిగ్ సినిమా




దసరా సందర్భంగా విడుదలైన కాంతార సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతుంది. ఈ క్రమంలో బాలీవుడ్ థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. దీంతో జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ హిందీ సినిమా 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' సరికొత్త ప్లాన్ వేసింది. కాంతారను తట్టుకునేందుకు మేకర్స్‌కు మరోదారి లేకపోవడంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంతారతో పోటీ తట్టుకోవడం కష్టమని భావించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి చిత్ర యూనిట్ ఇప్పుడు వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించింది. ఈ క్రమంలో నిర్మాతలు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ ద్వారా ప్రకటించారు. ప్రేమికులకు ఈ సీజన్‌లోన గొప్ప ఆఫర్ అంటూ తెలిపారు. టిక్కెట్లు బుక్ చేసేటప్పుడు వినియోగదారులు ఆఫర్‌ను పొందడానికి %బూూఖుఖ% కోడ్‌ను ఉపయోగించాలని సూచించారు. సన్నీ సంస్కారి కి తులసి కుమారి చిత్రం కూడా అక్టోబర్ 2న విడుదలైంది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 30 నెట్ కలెక్షన్లు సాధించింది. కాంతార చిత్రానికి క్రేజ్ పెరగడంతో ఈ మూవీ కలెక్షన్స్‌పై ఎక్కువ ప్రభావం చూపింది. దీంతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్‌ను ప్రకటించినట్లు తెలుస్తుంది.

Publisher, printer and Owner P. Ramanjaneya Prasad, Government Hospital back SIDE Singanamala (Mandal) Ananthapuram (District)- AP, Printing at LAKSHMI OFFSET Printers, D.NO: 12-3-195, 5th cross SAINAGAR Beside Veterinary Hospital Ananthapuram, Published at P. Ramanjaneya Prasad Government Hospital Back Side Singanamala (Mandal) Ananthapuram (District)- RNI Reg NO: APTEL/2024/86898 ,AP, Editor P.Ramanjaneya Prasad ph:9494900294